**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136


RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:95 | శుక్రవారం,అక్టోబర్ 31.2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ట్రంప్ వ్యాఖ్యలను ఖండించే

# ధైర్యం మోదీకి లేదు

## అదానీ, అంబానీ, ప్రధానిదే భారత్

- నలంద ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాహుల్ గాంధీ-ప్రధాని మోదీపై విమర్శల వర్షం
- ప్రధాని మోదీకి లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు.



ఢిల్లీ : భారత్-పాక్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలను ఖండించే ధైర్యం ప్రధాని మోదీకి లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. నీతీశ్ కుమార్ పాలనలో బిహార్ పేపర్ లీకేజీలు, పేలవమైన ఆరోగ్య మౌలిక సదుపాయాలకు నిలయంగా మారిందని ఆరోపించారు. మిగతా..2లో

## వయనాడ్ టూరిజం ప్రమోషన్..

### కర్ణాటక సీఎం సిద్ధరామయ్యపై బీజేపీ విమర్శలు



- కేరళలోని వయనాడ్ పర్యటనపై కర్ణాటక టూరిజం శాఖ పోస్ట్
- ప్రియాంక గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం వయనాడ్
- సీఎం కుర్చీ కాపాడుకునేందుకే ఈ ప్రచారమని సిద్ధరామయ్యపై బీజేపీ విమర్శలు

కర్ణాటక రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పొరుగు రాష్ట్రమైన కేరళలోని వయనాడ్‌ను ప్రమోట్ చేస్తూ పెట్టిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు తీవ్ర రాజకీయ వివాదానికి దారితీసింది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వయనాడ్ నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న మిగతా..2లో

## చైనాకు ఆ టారిఫ్ నుంచి ఊరట

### జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం ట్రంప్ కీలక ప్రకటన

- దక్షిణ కొరియా వేదికగా సమావేశమైన ట్రంప్, జిన్‌పింగ్
- ఫెంటనిల్ పేరుతో చైనాపై విధించిన 20 శాతం సుంకాలను 10 శాతానికి తగ్గిస్తున్నట్లు ట్రంప్ వెల్లడి
- జిన్‌పింగ్‌కు పదికి 12 మార్కులంటూ ప్రశంస


2లో

ఢిల్లీ : చైనా అధినేత జీ జిన్‌పింగ్‌తో సమావేశం అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. చైనా ఉత్పత్తులపై టారిఫ్‌ను 10 శాతం మేర తగ్గిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అమెరికా, చైనా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరుదేశాల అధినేతలు దక్షిణ కొరియా వేదికగా సమావేశమయ్యారు. దాదాపు రెండు గంటల పాటు అంతర్గతంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం ట్రంప్ మాట్లాడుతూ, జీ జిన్‌పింగ్‌తో భేటీ అద్భుతంగా జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చాయని అన్నారు. ఫెంటనిల్ తయారీలో ఉపయోగించే ముడి ఉత్పత్తుల రవాణాను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్ తీవ్రంగా శ్రమిస్తారని విశ్వసిస్తున్నానని అన్నారు. అందుకే ఫెంటనిల్ పేరుతో చైనాపై విధించిన 20 శాతం సుంకాలను 10 శాతానికి తగ్గిస్తున్నట్లు వెల్లడించారు.

## జూబ్లీహిల్స్‌లో ఓడిస్తేనే గ్యారెంటీలు అమలవుతాయి


2

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మరోసారి ట్విట్టర్ దాడి
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపు
- ఉపఎన్నికల కోసమే కాంగ్రెస్ ఆపదమొక్కులు మొక్కుతోందని విమర్శ

## వరంగల్‌ను ముంచెత్తిన తుపాను..

# సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

## మొంథా తుపాను వరంగల్ జిల్లాను ముంచెత్తింది.

- హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామాగ్రిని కూడా అత్యవసరమైన చోట వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.
- ఫుడ్ పాకెట్లు సరఫరా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.
- వరంగల్ నగరాన్ని మొంథా తుపాను అతలాకుతలం చేసింది.


వివరాలు 2లో..

హైదరాబాద్, అక్టోబర్ 30: మొంథా తుపాను వరంగల్ జిల్లాను ముంచెత్తింది. భారీ వరదలకు అనేక ప్రాంతాలు నీటమునిగాయి. ఈ క్రమంలో జిల్లాలో వరదలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వరంగల్?లో వరద బాధితులకు అందించే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని సీఎం ఆదేశించారు. వెంటనే అవసరమైనన్ని పడవలను అక్కడికి పంపించాలని, వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఎస్?డీఆర్?ఎఫ్? సిబ్బందిని తక్షణమే తరలించాలని సీఎస్?, డీజీపీకి ఆదేశాలు జారీ చేశారు.

## కేంద్ర సహకారంతో

# రైతులను ఆదుకుంటాం


2

- హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉందని..
- పూర్తిగా జలమయం అయిందని మంత్రి పొన్నం తెలిపారు. రైతాంగం పూర్తిగా నష్టపోయిందన్నారు.
- వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతిన్నదని.. కొట్టకుపోయిందని అన్నారు.

## గాజాపై మళ్లీ బాంబుల వర్షం.. 104 మంది పాలస్తీనియన్ల మృతి

కాల్పుల విరమణ ఒప్పందాన్ని హమాస్ పదే పదే ఉల్లంఘిస్తోందన్న ఇజ్రాయెల్

హమాస్ కు బుద్ధి చెప్పేందుకే ప్రతి దాడులు చేస్తున్నామని వెల్లడి

ఇజ్రాయెల్ ఆరోపణలను ఖండించిన హమాస్



గాజాలో మరోసారి బాంబుల మోత మోగుతోంది.. ఇజ్రాయెల్ నుంచి బాంబుల వర్షం కురుస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత కొన్ని రోజులుగా నెలకొన్న ప్రశాంతత తాజాగా చెదిరిపోయింది. అయితే ఇందుకు కారణం హమాస్ ఉగ్రవాదులేనని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) ఆరోపిస్తోంది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఆదేశాలతో మళ్లీ దాడులు ప్రారంభించింది. తాము కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉన్నప్పటికీ హమాస్ మిగతా..2లో

## పాకిస్థాన్ వ్యోమగామిని గగనతలంలోకి తీసుకెళ్లనున్న చైనా

చైనాకు చెందిన మానవ సహిత అంతరిక్ష కేంద్రం కీలక ప్రకటన

పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యోమగాములకు శిక్షణ ఇవ్వనున్న చైనా

ఒకరిని పెలోడ్ స్పెషలిస్ట్‌గా స్వల్పకాలిక అంతరిక్ష ప్రయాణ మిషన్‌లో పాల్గొనేందుకు ఎంపిక చేస్తామని వెల్లడి



పాకిస్థాన్ వ్యోమగామిని అంతరిక్షంలోకి పంపేందుకు చైనా సన్నద్ధమవుతోంది. ఈ మేరకు చైనా మానవ సహిత అంతరిక్ష కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. తమ దేశ వ్యోమగాములతో కలిసి పాకిస్థాన్ వ్యోమగామిని అంతరిక్షంలోకి తీసుకు వెళ్ళనున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో, పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరు వ్యోమగాములకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొంది. పాకిస్థాన్ అంతరిక్ష కేంద్రం ఎంపిక చేసిన ఇద్దరు వ్యోమగాములు చైనా వ్యోమగాములతో కలిసి శిక్షణ తీసుకుంటారని మిగతా..2లో

## సంగం బ్యారేజీ దగ్గర భారీ బోటు తొలగింపు..

### టీమ్ వర్క్‌పై మంత్రి లోకేష్ ప్రశంసలు..



2

- మొంథా తుపాన్ కారణంగా పెన్నా నదికి భారీగా వరద నీరు పోటెత్తింది.
- బ్యారేజీకి పెను ప్రమాదం తప్పింది. ఇక, ఈ సంఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు.

## తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేశాం

# రూ.5,265 కోట్లు నష్టం: సీఎం చంద్రబాబు

- తుపాను వల్ల రాష్ట్రంలో సంభవించిన నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- తుపాను ప్రభావాన్ని ముందుగా అంచనా వేయడం వల్లే నష్టనివారణ తగ్గిందని వెల్లడి
- ఎక్కడ నీరు నిలిచినా డ్రోన్లు, సీసీటీవీల ద్వారా గుర్తించి తొలగించగలిగామని



అమరావతి : మొంథా తుపాను ప్రాథమిక నష్టం అంచనా దాదాపు రూ.5265 కోట్లు అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. పూర్తి స్థాయి నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేసి కేంద్రానికి పంపుతామని తెలిపారు. పటిష్ఠమైన సమాచార సాంకేతిక వ్యవస్థను 16 నెలల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. నీళ్లు ఎక్కడా నిల్వ లేకుండా డ్రైన్స్?లోకి పంపగలిగామని తెలిపారు. ఎక్కడ నీరు నిలిచినా డ్రోన్లు, సీసీటీవీల ద్వారా గుర్తించి తొలగించగలిగామని అన్నారు. ఒకప్పుడు చెట్టు కూలితే తొలగించేందుకు రోజుల తరబడి సమయం పట్టేదని కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకుండా గంటల వ్యవధిలోనే సమస్యను పరిష్కరిస్తున్నామని తెలిపారు.

తుపాను నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష

రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టం ద్వారా కాటమనేని భాస్కర్ బృందం కనబర్చిన పనితీరు అభినందనీయమని కొనియాడారు. మొత్తం సిబ్బంది అద్భుత పనితీరు కనబరిచారని ప్రశంసించారు. తుపాను నష్ట తీవ్రత తగ్గించే అంశంపై మంత్రులు క్షేత్ర స్థాయిలో, ఆర్టీజీఎస్ నుంచి మంత్రులు లోకేష్, అనిత ఎప్పటికప్పుడు పర్యవేక్షించారని వివరించారు. ఇప్పటికీ 35 మండలాల్లో వర్షం పడలేదని 37 కరవు మండలాలు నమోదయ్యాయని మిగతా..2లో


## ముందస్తు చర్యలతో

# నష్టం తగ్గింది

ప్రజలకు అలర్ట్ మెసేజ్‌లు కూడా పంపామని..

పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో బాగా నష్టం జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ వెల్లడించారు.

ప్రతి జిల్లా కలెక్టర్‌లు, ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేశారని కొనియాడారు.



కృష్ణా జిల్లా, అక్టోబర్ 30: జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గంలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన కొనసాగుతోంది. పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పంట నష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ముందస్తుగా తీసుకున్న చర్యలతో నష్ట నివారణ కొంత వరకు తగ్గించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు కారణంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ప్రజలకు ఎలర్ట్ మెసేజ్‌లు కూడా పంపామని.. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో బాగా నష్టం జరిగిందని వెల్లడించారు. అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేసిందని కొనియాడారు. మొంథా తుపాను ప్రభావంతో 46 వేల హెక్టార్లలో వరి, 14 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బ తిన్నాయని

## చైనాకు ఆ టారిఫ్ నుంచి ఊరట:
## జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం ట్రంప్ కీలక ప్రకటన

అదే సమయంలో అమెరికా సోయాబీన్ ఉత్పత్తుల కొనుగోళ్లను చైనా తక్షణమే పునరుద్ధరించేందుకు అంగీకారం కుదిరిందని ట్రంప్ వెల్లడించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైనట్లు అమెరికా అధ్యక్షుడు తెలిపారు. చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని అన్నారు. ఏడాది పాటు ఎగుమతి చేసేలా ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌పై ట్రంప్ ప్రశంసలు కురిపించారు. జిన్‌పింగ్ గొప్ప నేత అని, ఆయనకు పదికి 12 మార్కులు ఇస్తానని అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం అంశంలో అమెరికాతో కలిసి పని చేసేందుకు చైనా అంగీకరించిందని అన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తాను చైనాలో పర్యటిస్తానని ట్రంప్ తెలిపారు. ఆ తర్వాత వీలు చూసుకుని జిన్‌పింగ్ కూడా వస్తారని అన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ఓడిస్తేనే గ్యారెంటీలు అమలవుతాయి

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం ద్వారానే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన వరుస ట్వీట్లు చేశారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కకుండా చిత్తుగా ఓడించాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. అలాంటి ఓటమి రుచి చూస్తేనే అధికార పార్టీకి భయం పట్టుకుంటుందని, అప్పుడే పెండింగ్‌లో ఉన్న హామీల అమలుపై దృష్టి పెడుతుందని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయి వాస్తవాలు అర్థమవుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 'ఆపదమొక్కులు' మొక్కుతోందని కేటీఆర్ విమర్శించారు. పార్టీ పరువు కాపాడుకోవడం కోసమే రకరకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే సినీ కార్మికులకు కొత్త వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోనుండడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేనంత హడావుడిగా హైదరాబాద్ వీధుల్లో తిరగడం వంటివి చేస్తున్నారని ఆరోపించారు. ఇవన్నీ కాంగ్రెస్ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని కేటీఆర్ తెలిపారు. ఈ ఉపఎన్నికలో ప్రజలు కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెబితేనే, రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## గాజాపై మళ్లీ బాంబుల వర్షం..
## 104 మంది పాలస్తీనియన్ల మృతి

పదే పదే ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో ప్రతీకార దాడులు చేయక తప్పడం లేదని వివరణ ఇచ్చింది. తాజాగా బుధవారం ఇజ్రాయెల్ సైన్యం జరిపిన బాంబు దాడుల్లో గాజాలో 104 మంది మరణించినట్లు సమాచారం. దక్షిణ గాజాలో ఉన్న తమ బలగాలపై హమాస్ కాల్పులు జరిపినందుకే తాము మళ్ళీ యుద్ధం ప్రారంభించామని నెతన్యాహు తెలిపారు. తమ సైనికుడిని హమాస్ చంపేయడంతో టెర్రర్ గ్రూపులపై దాడులు చేస్తున్నామని చెప్పారు. మంగళవారం రాత్రి నుంచి ఇజ్రాయెల్ చేస్తున్న బాంబు దాడుల్లో ఇప్పటి వరకు 104 మంది పాలస్తీనా పౌరులు చనిపోగా మరో 250 మందికి గాయాలయ్యాయి. అయితే, నెతన్యాహు ఆరోపణలను హమాస్ ఖండించింది. తమవైపు నుంచి ఎలాంటి కాల్పులు జరగకున్నా స్కూళ్ళు, ఇళ్ళపై ఐడీఎఫ్ బాంబులు వేస్తోందని ఆరోపించింది.

## ముందస్తు చర్యలతో నష్టం తగ్గింది: డిప్యూటీ సీఎం పవన్

వెల్లడించారు. చెట్టు మీద పడి కోయ సుబ్బారావు అనే వ్యక్తి చనిపోవడం బాధాకరమన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలకు బియ్యం ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించామన్నారు. ఇళ్లకు వెళ్లే సమయంలో కూడా ఒక్కో కుటుంబానికి మూడు వేల రూపాయలు ఇస్తున్నామని చెప్పారు. డ్రైన్ల పూడికతీతల ద్వారా నీరు నిల్వ లేకుండా చేశామన్నారు. ముందస్తుగా తీసుకున్న చర్యల వల్ల నేడు నష్టం చాలా వరకు తగ్గిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆక్వా రైతుల ఇబ్బందులు తన దృష్టి కి వచ్చాయని.. సీఎం చంద్రబాబుతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు పాడైతే యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తామన్నారు. రెండు రోజుల్లో మొత్తం చెత్తను క్లీన్ చేసేలా వేలాది మంది సిబ్బంది పని చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## కేంద్ర సహకారంతో రైతులను ఆదుకుంటాం

సిద్దిపేట, అక్టోబర్ 30: సిద్దిపేట జిల్లా కోహెడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు (గురువారం) పర్యటించారు. పోరెడ్డిపల్లి గ్రామంలో భారీ వర్షం కారణంగా జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. వరదలతో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. పంట నష్టంతో ఆవేదన చెందుతున్న రైతులతో మాట్లాడారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉందని.. పూర్తిగా జలమయం అయిందని తెలిపారు. రైతాంగం పూర్తిగా నష్టపోయిందన్నారు. వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతిన్నదని.. కొట్టుకుపోయిందని అన్నారు. వర్షాలకు రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయని చెప్పారు. ఇప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని.. హుస్నాబాద్‌లో పర్యటించాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశామన్నారు. రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలని.. ఇక్కడ పర్యటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని బాధ్యతగా రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరదలు వచ్చినప్పుడు అధికారులు ప్రజల మధ్యే ఉండి నష్టపోయిన పంటలను అంచనా వేయాలని, భారీ వరదలకు జరిగిన నష్టాన్ని మొత్తం రికార్డ్ చేయాలని అధికారులను ఆదేశించామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## పాకిస్థాన్ వ్యోమగామిని గగనతలంలోకి తీసుకెళ్లనున్న చైనా
### చైనాకు చెందిన మానవ సహిత అంతరిక్ష కేంద్రం కీలక ప్రకటన

ప్రతినిధి జాంగ్ జింగ్బో తెలిపారు. వారిలో ఒకరిని పెలోడ్ స్పెషలిస్ట్‌గా స్వల్పకాలిక అంతరిక్ష ప్రయాణ మిషన్‌లో పాల్గొనేందుకు ఎంపిక చేస్తామని వెల్లడించారు. ఆ మిషన్ సమయంలో పాక్ వ్యోమగామి శాస్త్రీయ ప్రయోగాలతో పాటు సాంకేతిక ప్రదర్శనలకు సంబంధించి చైనా వ్యోమగాములకు సహాయం అందిస్తారని ఆయన వివరించారు. 2030 నాటికి చంద్రుడిపైకి తమ వ్యోమగామిని దింపేందుకు సిద్ధంగా ఉన్నామని జింగ్బో పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో అగ్రగామిగా ఉండాలనే లక్ష్యంతో ఈ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వ్యోమగాముల బృందాన్ని త్వరలో ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు.

## వరంగల్‌ను ముంచెత్తిన తుపాను..
## సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామాగ్రిని కూడా అత్యవసరమైన చోట వినియోగించుకునే చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని, ఎక్కడైనా వరదలో ఇండ్ల కప్పులు, బంగ్లాలపై చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా తాగు నీటితో పాటు?, ఫుడ్ పాకెట్లు సరఫరా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కాగా.. రేపు (శుక్రవారం) వరంగల్ జిల్లాకు వెళ్లనున్న సీఎం... వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. రేపు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. కాగా.. వరంగల్ నగరాన్ని మొంథా తుపాను అతలాకుతలం చేసింది. భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. అనేక ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. వరంగల్ నగరంలోని 30 ముంపు కాలనీలతో పాటు హనుమకొండలోని 15 ముంపు కాలనీవాసులను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు డిజాస్టర్ సిబ్బంది తరలించింది. హనుమకొండలో మూడు పునరావాస కేంద్రాలు, వరంగల్లో 9 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 1200 మందిని సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించారు. గ్రేటర్ పరిధిలో ఏడు ప్రత్యేక బృందాలను వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ ఏర్పాటు చేసింది. ఏడు బృందాల ద్వారా సహాయ చర్యలను సిబ్బంది చేపట్టింది. మరోవైపు భారీ వర్షం నేపథ్యంలో పాఠశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు.

## మంత్రులు జూబ్లీహిల్స్‌లో..
## వరంగల్ నీళ్లలో: బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి


భారీ వర్షాలతో వరంగల్ నగరం నీట మునుగుతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఊరేగడం సరికాదని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంత్రుల జల్సాలకు హెలికాప్టర్లు వస్తాయి గానీ, ప్రజలు ఆపదలో ఉంటే రావా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. హనుమకొండలోని జులైవాడ, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, 100 ఫీట్ రోడ్డు తదితర జలమయమైన ప్రాంతాల్లో ఆయన గ్రేటర్ వరంగల్ అధికారులతో కలిసి పర్యటించి, వరద పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ... "మొంథా తుఫాన్ కారణంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అనేక కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రజల ఇళ్లలోకి నీరు చేరి నిత్యావసరాలు, టీవీలు, బీరువాల వంటి విలువైన వస్తువులు నాశనమయ్యాయి. వృద్ధులు, వికలాంగులు, బాలింతలు రాత్రంతా నీళ్లలోనే గడపాల్సి రావడం దారుణం" అని ఆవేదన వ్యక్తం చేశారు. తుపాన్ తీవ్రతను ముందస్తుగా అంచనా వేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆయన ఆరోపించారు. సమ్మయ్య నగర్‌లో పశువులు, గేదెలు వరద ఉద్ధృతికి కొట్టుకుపోవడం తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఆస్తి నష్టంతో పాటు పశుపక్షాదుల ప్రాణ నష్టం కూడా భారీగా ఉండే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని

## తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేశాం
# రూ.5,265 కోట్లు నష్టం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

సీఎం వెల్లడించారు. నదుల అనుసంధానం జరిగితే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ తుపాను వల్ల ఎక్కువ నష్టం బాపట్ల, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో ఉందని చెప్పారు. 120 పశువులు మృతి: వచ్చే విపత్తును ఆపలేం కానీ ప్రాణ నష్టం జరగకుండా ఎన్ని చర్యలు చేపట్టాలో అన్ని చేపట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు. తుపాను వల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లిందని అన్నారు. అలానే దీని వల్ల వ్యవసాయరంగానికి, ఆర్అండ్‌బీకి భారీగా నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇంకా తుపాను వల్ల ఎవరూ చనిపోలేదని కానీ 120 పశువులు మృతి చెందాయని వెల్లడించారు. ఈ తుపాను వల్ల ఆర్అండ్‌బీకి ఎక్కువ నష్టం వాటిల్లిందని కానీ నీటిపారుదల శాఖకు సంబంధించి ఈసారి నష్టం తక్కువేనని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో డ్యామ్‌లు కొట్టుకుపోయాయని సీఎం విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టు గేట్లు పని చేయలేదని ఎక్కడా ఫిర్యాదు లేదని, మా అప్రమత్తత వల్ల నీటిపారుదల శాఖకు నష్టం తక్కువ వాటిల్లిందని అన్నారు.

శాఖల వారీగా నష్టం వివరాలు:



రాష్ట్రవ్యాప్తంగా రూ. 5,265 కోట్లు నష్టం (ప్రాథమిక అంచనా)
వ్యవసాయరంగానికి రూ. 829 కోట్లు
హార్టికల్చర్‌కు రూ. 39 కోట్లు
మత్స్యరంగానికి రూ. 1,270 కోట్ల
ఆర్అండ్‌బీకి రూ. 2,079 కోట్లు
నీటిపారుదలశాఖకు రూ. 207 కోట్లు

సిబ్బందిని కొనియాడిన సీఎం: రాష్ట్రవ్యాప్తంగా సిబ్బంది అందరూ నిబద్ధతతో పని చేశారని ఇది చాలా సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. వర్షాలు పడుతున్నా కూలిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించి ఇబ్బందులు లేకుండా చేశారని కొనియాడారు. ప్రకృతి విపత్తులను ఎవరూ ఆపలేరు కానీ ముందస్తు చర్యల వల్ల నష్టాన్ని తగ్గించవచ్చని సీఎం అన్నారు. మ్నొంథా తుపాను బీభత్సాన్ని ముందుగానే అంచనా వేయడం వల్లే నష్టనివారణ తగ్గిందని, ఓ పద్ధతి ప్రకారం సాంకేతికతను సక్రమంగా వినియోగించామని తెలిపారు. గతంలో విద్యుత్ సరఫరా ఆగితే 10 గంటల వరకు వచ్చేది కాదు కానీ ప్రస్తుతం విద్యుత్ సరఫరా ఆగిన 3 గంటల్లోనే పునరుద్ధరణ జరిగిందని సీఎం చంద్రబాబు అన్నారు. ఫేక్ పోస్టులపై ఆగ్రహం: ప్రభుత్వం సాంకేతికతను ఉపయోగించి ప్రజలకు నష్టం వాటిల్లకుండా చూస్తుంటే కొందరు ఫేక్ పోస్టులు పెడుతున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడం కూడా వారికి ఇష్టం లేనట్టు ఉందని విమర్శించారు. శాటిలైట్ ఇమేజ్?ల ఆధారంగా పరిస్థితిని అంచనా వేశామన్నారు. గతంలో గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా ఇచ్చారని ప్రశంసించారు. వారందరికీ అభినందనలు తెలిపారు.

## ట్రంప్ వ్యాఖ్యలను ఖండించే ధైర్యం మోదీకి లేదు- అదానీ, అంబానీ, ప్రధానిదే భారత్

మొదటి పేజి తరువాయి



బిహార్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు భూమి లేదని అమిత్ షా అన్న వ్యాఖ్యలపై రాహుల్ మండిపడ్డారు. అదానీ లాంటి వ్యాపారవేత్తలకు రూపాయికే భూమి ఎలా కేటాయిస్తున్నారని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటు చోరీ ద్వారానే ఎన్?డీఏ అధికారం చేపట్టిందని రాహుల్ మరోసారి ఆరోపించారు. రెండు భారత్?దేశాలు ఉన్నాయని, అందులో ఒకటి అదానీ, అంబానీ, మోదీలదే అని విమర్శించారు. మరొకటి తనది, ప్రజలదేని, ఏమి చేసినా ఉద్యోగాలు రావని పేర్కొన్నారు. గురువారం బిహార్‌లోని నలందలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ ప్రధాని మోదీపై ఈ మేరకు విరుచుకుపడ్డారు. 'ఒక హిందూస్థాన్ అదానీ, అంబానీ, ప్రధాని మోదీలది. రెండో హిందూస్థాన్ మీది (ప్రజలు). రెండో దాంట్లో ఏమి చేసినా మీకు (ప్రజలు) ఉద్యోగాలు రావు. ఎందుకంటే ప్రధాని మోదీ అదానీ, అంబానీల చేత చైనా వస్తువులను విక్రయించాలని చూస్తున్నారు. వాటిని దేశ పౌరులతో పాటు బిహారీలు కొనుగోలు చేసేలా చూస్తున్నారు. ప్రధాని మోదీ ఇక్కడకు (బిహార్) వచ్చి యువతకు ఒక్క మాట చెప్పారు. బీజేపీ మొబైల్ డేటా ఛార్జీలను తగ్గించిందని చెప్పారు. తద్వారా యువత ఫేస్‌బుక్, ఇన్‌స్టాలో రీల్స్ చేసుకుంటున్నారని చెప్పారు. నేను బిహార్ యువతను ఒక్కటి అడుగుతున్నాను. రీల్స్, ఇన్‌స్టా చూడటం ద్వారా ఏమైనా ప్రయోజనం ఉందా? ఇన్‌స్టా చూస్తే మీ జేబులోకి డబ్బు చేరుతుందా? మీరు ఇన్‌స్టా, ఫేస్‌బుక్ చూస్తే అంబానీ జేబులోకి డబ్బు వెళుతుంది' అని రాహుల్ గాంధీ అన్నారు.

### 'ఇందిరా గాంధీ అంత ధైర్యం మోదీకి లేదు'

ప్రధాని మోదీని భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీతో పోల్చారు రాహుల్ గాంధీ. 1971 యుద్ధం సమయంలో ఇందిరా గాంధీ అమెరికా ముందు భయపడలేదని తలవంచలేదని, కానీ ప్రధాని మోదీకి ట్రంప్?ను ఎదిరించే సామర్థ్యం లేదని అన్నారు.' 1971 బంగ్లాదేశ్ యుద్ధంలో భారత్?ను బెదిరించడానికి అమెరికా తన విమానాలను, నావికాదళాన్ని పంపింది. ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా గాంధీ, మీ నావికాదళానికి మేం భయపడం. మీరు చేయాల్సింది చేయండి. మేం చేయాల్సింది మేము చేస్తామని అన్నారు. ఇందిరా గాంధీ ఒక మహిళ. కానీ ఆమెకు ఒక పురుషుడి కంటే ఎక్కువ ధైర్యం ఉంది. నరేంద్ర మోదీ పిరికివారు. ఆయనకు అమెరికా అధ్యక్షుడిని ఎదిరించే సామర్థ్యం లేదు. నేను ఆయనను సవాలు చేస్తున్నా. నరేంద్ర మోదీకి ధైర్యం ఉంటే, బీహార్‌లో జరిగే ఏ సమావేశంలోనైనా , అమెరికా అధ్యక్షుడు అబద్ధం చెబుతున్నారని అని చెప్పాలి. అలాగే ఆపరేషన్ సిందూర్‌ను ఆపలేదని కూడా చెప్పాలి. కానీ ఆయన అలా చేయలేరు. ట్రంప్ ఇప్పటికే 50 సార్లు మోదీని అవమానించారు. కానీ ట్రంప్ అబద్ధం చెబుతున్నారని చెప్పే ధైర్యం మోదీకి లేదు. ట్రంప్‌ను కలిసే ఛాన్స్ మోదీకి వచ్చింది. కానీ, ఆయన భయంతో ఆయనను కలవడం లేదు. ఆయన అజ్ఞాతంలో కూర్చున్నారు. ప్రధానికి అంత ధైర్యం లేదు' అని రాహుల్ గాంధీ విమర్శించారు.

# సంగం బ్యారేజీ దగ్గర భారీ బోటు తొలగింపు..

మొదటి పేజి తరువాయి

సంగం బ్యారేజీ దగ్గర లంగరు తెగిపోయిన 20 టన్నుల పడవను పక్కకు తీసుకురావటానికి 30 మంది ఎన్డీఆర్ఎఫ్, 30 మంది ఎన్డీఆర్ఎఫ్, 100 మంది దాకా పోలీసు, భద్రతా సిబ్బంది, కృష్ణపట్నం పోర్టు టీమ్, ఫైర్, ఇరిగేషన్ అధికారులు అవిశ్రాంతంగా శ్రమించారు. వీరిపై మంత్రి నారా లోకేష్ ప్రశంసలు కురిపించారు. మొంథా తుపాన్ కారణంగా పెన్నా నదికి భారీగా వరద నీరు పొటెత్తింది. ఈ నేపథ్యంలోనే సంగం బ్యారేజీ దగ్గర ఉన్న 30 టన్నుల భారీ బోటు లంగరు తెగిపోయింది. ఆ బోటు వేగంగా బ్యారేజీ గేట్ల వైపు వెళ్లసాగింది. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు అప్రమత్తం అయ్యారు. పడవను విజయవంతంగా పక్కకు తీసుకువచ్చారు. దీంతో బ్యారేజీకి పెను ప్రమాదం తప్పింది. ఇక, ఈ సంఘటనపై మంత్రి



నారా లోకేష్ స్పందించారు. పడవను విజయవంతంగా పక్కకు తీసుకువచ్చిన వారిపై ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'నెల్లూరు జిల్లా సంగం బ్యారేజీ వద్దకు లంగరు తెగిపోయిన 30 టన్నుల బరువున్న ఇసుక బోటు గేట్ల వరకూ వచ్చింది. బ్యారేజీ నీటి నిల్వకు తోడు మొంథా తుపాన్ వరద పోటెత్తింది. భారీ బోటు బ్యారేజీ గేట్లకు తగిలి ఉంటే భారీ డ్యామేజీ జరిగేది. సమాచారం అందుకున్న నెల్లూరు కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ పరిస్థితిని సమీక్షించి బోటు తొలగింపునకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, కృష్ణపట్నం పోర్టు గస్తీ బృందం, ఫైర్, ఇరిగేషన్ అధికారుల బృందం అంతా కలిసి 30 టన్నుల బోటును బ్యారేజీకి ఎలాంటి నష్టం కలగకుండా ఒడ్డుకు చేర్చారు. టీం వర్క్‌తో అతిపెద్ద జలగండాన్ని తప్పించిన మీ కృషికి హ్యాట్సాఫ్' అని అన్నారు. కాగా, పడవను పక్కకు తీసుకురావటానికి 30 మంది ఎన్డీఆర్ఎఫ్, 30 మంది ఎన్డీఆర్ఎఫ్, 100 మంది దాకా పోలీసు, భద్రతా సిబ్బంది, కృష్ణపట్నం పోర్టు టీమ్, ఫైర్, ఇరిగేషన్ అధికారులు అవిశ్రాంతంగా శ్రమించారు. పెన్నా నది ప్రవాహానికి ఎదురెళ్లి మరీ పడవను పక్కకు తీసుకువచ్చారు. లేదంటే బ్యారేజీకి పెద్ద ఎత్తున డ్యామేజీ జరిగి ఉండేది. హాలీవుడ్ సినిమాను తలపించేలా ఈ రెస్క్యూ ఆపరేషన్ జరిగింది.

## వయనాడ్ టూరిజం ప్రమోషన్.. కర్ణాటక సీఎం సిద్ధరామయ్యపై బీజేపీ విమర్శలు

మొదటి పేజి తరువాయి

నేపథ్యంలో, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన కుర్చీని కాపాడుకునేందుకు హైకమాండ్‌ను ప్రసన్నం చేసుకునేందుకే ఈ పని చేస్తున్నారని ప్రతిపక్ష బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతోంది. వివరాల్లోకి వెళితే... ఈనెల 28న కేఎస్‌టీడీసీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో వయనాడ్ పర్యటనకు సంబంధించి రెండు రాత్రులు, మూడు రోజుల ప్యాకేజీని ప్రకటించింది. "ఉత్సాహం కావాలా? ప్రశాంతత కోరుకుంటున్నారా? రెండూ వయనాడ్‌లో పొందండి! అందమైన ట్రెక్కింగ్, జలపాతాలు, వన్యప్రాణులను కేఎస్‌టీడీసీతో కలిసి ఆస్వాదించండి. ప్రకృతిలో మీ అద్భుతమైన విహారం వేచి ఉంది" అంటూ పోస్ట్ పెట్టింది. ఈ పోస్ట్ వెలువడిన వెంటనే బీజేపీ నేతలు ప్రభుత్వంపై విమర్శల దాడిని ప్రారంభించారు. ఈ వ్యవహారంపై శాసనసభ ప్రతిపక్ష నేత ఆర్. అశోక్ ఘాటుగా స్పందించారు. "వయనాడ్ జిల్లా కలెక్టర్‌గా, నిధులు సమీకరించే వ్యక్తిగా వ్యవహరించే ముఖ్యమంత్రిని కర్ణాటక ఇంకెంతకాలం భరించాలి?" అని ఆయన ప్రశ్నించారు. "మీరు కర్ణాటక పన్ను చెల్లింపుదారుల సొమ్ము రూ. 10 కోట్లను కనీస ఆలోచన లేకుండా వయనాడ్‌కు రాసిచ్చారు. ఏనుగు దాడిలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ. 15 లక్షలు ఇచ్చారు. కొండచరియలు విరిగిపడితే వయనాడ్‌లో 100 ఇళ్లు కట్టిస్తామని ప్రకటించారు. ఇప్పుడు కర్ణాటక పర్యాటక సంస్థతో ప్రియాంక గాంధీ నియోజకవర్గానికి ప్రచారం చేయిస్తున్నారు" అని విమర్శించారు. ఉత్తర కర్ణాటక వరదలతో అతలాకుతలమవుతుంటే, అక్కడి రైతులను గాలికొదిలేశారని అశోక్ మండిపడ్డారు. "12.5 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగింది. కానీ పరిహారం మాత్రం ఫైళ్లు, సర్వేలు, సాకుల్లోనే ఇరుక్కుపోయింది. కలబురగి, రాయచూర్, యాద్గిర్, బీదర్, విజయపుర, బాగల్‌కోట్, బెలగావిలకు వరద సాయం ఎక్కడ? మీ ప్రాధాన్యతలు ఏమిటి?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. "ఇది దాతృత్వం కాదు. తన కుర్చీని కాపాడుకోవడానికి హైకమాండ్‌ను ప్రసన్నం చేసుకోవడమే. మాకు కర్ణాటక ముఖ్యమంత్రి కావాలి కానీ, ఢిల్లీ కీలుబొమ్మ కాదు. వయనాడ్ బ్రాండ్ అంబాసిడర్ వద్దు. నకిలీ గాంధీ కుటుంబానికి మా ఖజానాను ఏటీఎంగా మార్చొద్దు. కర్ణాటకకే మొదటి ప్రాధాన్యత, వయనాడ్‌కు కాదు" అని అశోక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మరో బీజేపీ నేత సీటీ రవి కూడా స్పందిస్తూ, కర్ణాటక పర్యాటకాన్ని



అభివృద్ధి చేయాల్సిన కేఎస్‌టీడీసీ.. కన్నడిగులను వయనాడ్‌కు ఆహ్వానించడం ఏంటని ప్రశ్నించారు. ప్రియాంక గాంధీని సంతోషపెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కన్నడ గౌరవాన్ని తాకట్టు పెడుతోందని ఆయన ఆరోపించారు. ఈ పరిణామం ప్రస్తుతం కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# సుంకాలతో వస్త్ర పరిశ్రమ కుదేలు!

డొనాల్డ్ ట్రంప్ సర్కార్ విధించిన సుంకాలు భారతీయ వస్త్ర పరిశ్రమ, ఎగుమతిదారులపై తీవ్రంగా పడింది. తమ ఆదాయం సగానికి పడిపోయినట్టు 34 శాతం వ్యాపార సంస్థలు నివేదించాయి. ఈ మేరకు కాన్ఫెడరేషన్‌ఆఫ్ ఇండియన్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ (సీఐటీఐ) నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. భారత వస్త్ర ఎగుమతుల కు అతిపెద్ద మార్కెట్ అమెరికా. మన దేశ మొత్తం వస్త్ర ఎగుమతుల్లో అమెరికా వాటా 10.8 బిలియన్ డాలర్లు కావడం గమనార్హం. భారత వస్త్ర ఎగుమతుల్లో ఇది సుమారు 30 శాతం. భారత ఎగుమతులపై ట్రంప్ సర్కార్ 25 శాతం అదనపు సుంకం, 25 శాతం జరిమానా, మొత్తంగా 50 శాతం సుంకం విధించింది. ఇది మన వస్త్ర ఎగుమతులను తీవ్రంగా దెబ్బతీసింది. సెప్టెంబర్-అక్టోబర్ నెలల్లో 60 అగ్ర వస్త్ర ఎగుమతిదారులు, పరిశ్రమల సంఘాలతో మాట్లాడి సీఐటీఐ ఈ నివేదికను విడుదల చేసింది. పోటీని తట్టుకుని నిలబడటానికి 25 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్నట్టు 67 శాతం ఎగుమతిదారులు తెలిపారు. ఈ క్రమంలో నష్టాలను భరించాల్సి వస్తున్నదని సీఐటీఐ సెక్రెటరీ జనరల్ చంద్రిమా ఛటర్జీ పేర్కొన్నారు. 'వస్త్ర పరిశ్రమ స్వల్ప మార్జిన్ కలిగిన వ్యాపారం. అయినప్పటికీ, వినియోగదారులను పోగొట్టుకోకుండా ఉండేందుకు చాలా కంపెనీలు డిస్కౌంట్లు ఇస్తూ నష్టాలను భరిస్తున్నాయి. అమెరికాతో చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఏదైనా ఉపశమనం కలుగుతుందని వస్త్ర పరిశ్రమలు ఆశిస్తున్నాయి' అని ఛటర్జీ పేర్కొన్నారు. భారతదేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 2.3 శాతం వాటా కలిగిన, 4.5 కోట్ల మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న వస్త్ర పరిశ్రమలు పెట్టుబడుల ప్రవాహం మందగించడం సహా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. దానికితోడు సుంకాల ప్రభావంతో అమ్మకాలు తగ్గిపోయి, ఆదాయాలు పడిపోయినట్టు భారతీయ వ్యాపారులు చెప్తున్నారు. అమెరికన్ల నుంచి డిస్కౌంట్ల కోసం అభ్యర్థనలు (30 శాతం), ఆర్డర్లను రద్దు చేయడం లేదా వాయిదా వేయడం (25 శాతం), ఆర్డర్ మొత్తంలో కోత (20 శాతం) తదితర



కారణాల వల్ల ఆదాయాలు గణనీయంగా పడిపోయినట్టు పేర్కొంటున్నారు. ఆర్డర్ల మందగమనం కారణంగా గోదాంలలో స్టాక్ పేరుకుపోయి 85 శాతం కంటే ఎక్కువ మంది భారతీయ ఎగుమతిదారులు సతమతమవుతున్నారు. గతేడాది సెప్టెంబర్‌తో పోలిస్తే 2025 సెప్టెంబర్‌లో వస్త్రాల ఎగుమతులు 10.34 శాతం తగ్గడం ఏ మాత్రం ఆశ్చర్యపరచలేదు. తత్ఫలితంగా చాలా మంది ఎగుమతిదారులు, ముఖ్యంగా ఎంఎస్ఎంఈలు (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) తీవ్రమైన మూలధన వ్యయం కొరతను ఎదుర్కొంటున్నాయి. అంతేకాదు, మూలధన వ్యయం అవసరాలు 30 శాతానికి పైగా పెరిగినట్టు 40 శాతం మంది ఎగుమతిదారులు నివేదించారు. ఇది వస్త్ర రంగంలో పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడిని నొక్కిచెప్తున్నది. భారతీయ వస్త్రాలపై అమెరికా సుంకాల ప్రభావం దేశవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తున్నది. ఎగుమతిదారులు, ముఖ్యంగా ఎంఎస్ఎంఈలు ఆర్డర్ల రద్దుతోపాటు పోటీతత్వాన్ని తట్టుకునేందుకు భారీ డిస్కౌంట్లు ఇస్తున్నాయి. వియత్నాం, బంగ్లాదేశ్ వంటి తక్కువ సుంకం ఉన్న దేశాలతో పోటీపడుతున్నందున పెద్ద, చిన్న పరిశ్రమలు కూడా తీవ్ర ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నాయి. అంతా స్థిరపడిన తరుణంలో అకస్మాత్తుగా వచ్చిన మార్పు తమ వ్యాపారాలను నాశనం చేసిందని సూరత్‌కు చెందిన జేపీ కాచివాలా కంపెనీ డైరెక్టర్ ధర్మేష్ కాచివాలా ఆవేదన వ్యక్తం చేశారు. 'మేం పూర్తిగా అమెరికా మార్కెట్‌పై ఆధారపడ్డాం. యూఎస్ వినియోగదారులు కోరినట్టుగా అధిక నాణ్యతతో కూడిన వస్త్రాలను తయారు చేస్తాం. కాబట్టి, మా పెట్టుబడి ఎక్కువగా ఉంటుంది. సుంకాల నేపథ్యంలో దేశీయ మార్కెట్లపై దృష్టిసారించాలని ఇప్పుడు సలహా ఇస్తున్నారు. కానీ, పోటీ తీవ్రంగా ఉంది. అంతేకాదు, దేశీయ మార్కెట్ లాభదాయకం కాదు' అని ఆయన చెప్పారు. దేశంలోని వస్త్ర పరిశ్రమ కుదేలైంది. ఒక్క సూరత్‌లోనే ఉత్పత్తిలో 30-40 శాతం క్షీణత, రూ. 7,200 కోట్లకు పైగా ఆదాయం కోల్పోయినట్టు అంచనా. ఈ నేపథ్యంలో కర్మాగారాలు పనిదినాలను తగ్గించుకుంటున్నాయి. డిమాండ్ పడిపోవడంతో వస్త్ర పరిశ్రమలు ప్రమాదంలో పడ్డాయి. పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం డిమాండ్ ఎక్కువగా ఉంది. కానీ, ఇది మూణ్నాలుగు నెలల్లో తగ్గిపోతుందని కాచివాలా అంచనా వేశారు. 'మేం ఇతర ఎగుమతి మార్కెట్లను అన్వేషిస్తున్నాం. కానీ, కొత్త మార్కెట్లలో పాగా వేసేందుకు కనీసం ఆరు నెలల సమయం పడుతుంది. అమెరికాతో పోలిస్తే యూరోపియన్ మార్కెట్ల పరిమాణం చాలా తక్కువ. గత మూడు నెలలుగా మా పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు' అని ఆయన చెప్పారు.

# విజయవంతంగా పూర్తి చేసిన ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం



**జనసముద్రంన్యూస్ అశ్వారావుపేట నియోజకవర్గం,దమ్మపేట మండలం**

గండుగులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్ వారు ఏర్పాటు చేయగా ఉదయం 9 గంటల నుండి పరీక్షలు నిర్వహించారు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పురుషులు మహిళలు వృద్ధులు పొగాకు మరియు మద్యం సేవించే వారు ఉచిత పరీక్షలు చేయించుకున్నారు.వైద్యులు ప్రజలకు క్యాన్సర్ ఎలా వస్తుంది దాని మొదటి లక్షణాలు ఏమిటి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ ఉచిత శిభిరాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో ప్రజల ఆరోగ్యాలను కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.ఆర్థిక సమస్యలు తొలగించడం కోసమే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచిన బసవతారకం హాస్పిటల్ యాజమాన్యానికి వైద్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మైక్రోసాఫ్ట్ అనుసంధానంతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30 చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి**



షాబాద్ మండలం హైతాబాద్ గ్రామంలో మైక్రోసాఫ్ట్ అనుసంధానంతో "యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్" మరియు వి డి సి కమిటీ ఆధ్వర్యంలో "కమ్యూనిటీ పేస్ట్" నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామాల్లో ఉన్న మహిళలకు,యువతకు రోజువారీగా సంబంధించిన వృత్తిలో వారికి అవసరమయ్యే పరికరాలు కుట్టు మిషన్లు, కూరగాయల బండ్లు, ప్లంబర్ కిట్, ఎలక్ట్రిషన్ కిట్లు, డ్రై క్లీనింగ్ మెషిన్ మరియు ఐరన్ బాక్స్ లబ్ధిదారులకు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య గారితో కలిసి అందజేసిన రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ లీడర్షిప్ టీం చందన , గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

# ఘనంగా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ జన్మదిన వేడుక





**మెట్ పల్లి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 30**

టీయూడబ్ల్యూజే(ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ జన్మదిన వేడుక గురువారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను సురేష్ తో కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ 'గౌరవ సలహాదారులు దాసం కిషన్ ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ సమీయోద్దీన్, ఐ జే యు జగిత్యాల జిల్లా ఈసీ మెంబర్ షేక్ సాజిత్, కార్యవర్గ సభ్యులు పొనగని మహేందర్, పింజారి శివ కుమార్,ఎస్పీ .రమణ, యానం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెంథా తుఫాన్ ప్రభావం – వల్భాపూర్‌లో వరి పంట నష్టపోయిన రైతులు

**జనసముద్రం న్యూస్, 30 అక్టోబర్, ఎల్కతుర్తి మండలం**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్లభాపూర్ గ్రామంలో మెంథా తుఫాన్ ప్రభావంతో బుధవారం కురిసిన భారీ వర్షం రైతులపై తీవ్ర ప్రభావం చూపింది. చెరువు కింద ఉన్న సుమారు 100 ఎకరాల వరి పంట వరద నీటికి కొట్టుకుపోయి ఇసుకమేటలు కప్పేశాయి. కొద్దిరోజుల్లో కోతకు సిద్ధమైన పంటను వానలు నాశనం చేయడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. పెట్టుబడులు పెట్టి రాత్రింబవళ్లు కష్టపడి పండించిన పంట క్షణాల్లో నీటిలో కలిసిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులు మాట్లాడుతూ ౦ ఎంత కష్టపడి పండించిన పంటా కళ్లముందే నాశనం అయింది. ప్రభుత్వం మాకు తక్షణమే పంట నష్టపరిహారం ఇవ్వాలి అని కోరుకున్నారు.

# ప్రెస్ క్లబ్ సభ్యులను సన్మానించిన పాషా



**మెట్ పల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30**

టీయూడబ్ల్యూజే(ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు, జంగం విజయ్, ఈసీ మెంబర్ పోనగాని మహేందర్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ ల పుట్టిన రోజు, మహ్మద్ ఆఫ్రోజ్ ఇటీవల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్ధిన్ పాషా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

# కాంగ్రెస్ పార్టీ, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు..



**మెట్ పల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30**

టీయూడబ్ల్యూజే(ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ జన్మదిన వేడుకలు గురువారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతూబోద్ధిన్ పాషా, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ పౌండర్ & చైర్మన్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సురేష్ తో కేక్ కట్ చేయించి. ఘనంగా సన్మానించారు.

# వల్భాపుర్లో వర్షం బీభత్సం – ఇళ్లు కూలి కుటుంబాలు నిరాశ్రయులు





**జనసముద్రం న్యూస్, 30 అక్టోబర్, ఎల్కతుర్తి మండలం**

హనుమకొండజిల్లాఎల్కతుర్తి మండలంలోని వల్లభాపురం గ్రామంలో బుధవారం కురిసిన భారీ వర్షాలు గ్రామంలో తీవ్ర నష్టం మిగిల్చాయి. వర్షపు నీటితో మట్టి బీటలువేసి రెండుఇళ్లు కూలిపోయాయి.పోతిరెడ్డి ప్రభాకర్ తండ్రి కొమురయ్య, పడిదల స్వామిరావు తండ్రి రాజేశ్వరరావు గృహాలు ధ్వంసమయ్యాయి. ఇళ్లలో ఉన్న నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు మొత్తం నీటిలో మునిగి నాశనమయ్యాయని బాధితులు వాపోయారు. అలాగే ఆళ్ళ రాంబాబు తండ్రి ఓదెలు ఇంటి బాత్రూమ్‌లు కూలిపోయికుటుంబంతీవ్రఇబ్బందులు ఎదుర్కొంటోంది. వర్షాల ప్రభావంతో ఇళ్లు కూలిపోవడంతో బాధితులు కన్నీటి పర్యంతమై,ప్రభుత్వం వెంటనే పునర్నిర్మాణ సహాయం అందించి ఆదుకోవాలి అంటూ అధికారులు స్పందించాలని కోరుకున్నారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహాయక చర్యలకు సిద్ధంగా ఉంది**
**- లోతట్టు ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ శ్రేణులు అందుబాటులో ఉండాలి**
**- చేవెళ్ళ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్**



**చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుపాను మొంథా తీరం దాటన కారణంగా ఉత్తర వాయువ్యం దిశగా తెలంగాణపై ప్రభావం చూపనుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారీ వర్షం, ఈదురు గాలులు ఉన్నందున్న రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెడ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు, బస్సులు, రైళ్లు రద్దు చేశారని తెలిపారు. తుఫాన్ కారణంగా ఏర్పడే ఇబ్బందులను పరిష్కరించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహాయక చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. అవసరమైతేనే ప్రజలు బయటకు రావాలని లోతట్టు ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ శ్రేణులు అందుబాటులో ఉండాలని కోరారు. విద్యుత్, మున్సిపల్, పోలీస్ సహా ఇతర విభాగాల అధికారులతో ఆయన మాట్లాడి మొంథా గండం గట్టెక్కే వరకు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కోరినట్లు పేర్కొన్నారు. ఆంధ్రాకు వెళ్లే వారు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్నారు. రైతులు సైతం విద్యుత్ శాఖ అధికారుల సూచనలు పాటించాలని భీమ్ భరత్ విజ్ఞప్తి చేశారు.

# మొత్తంగా ముంచిన మొంథా తుఫాన్

**- హుస్నాబాద్ లో డ్రైనేజీలో కొట్టుకపోయినా ఐదు ట్రాక్టర్ల ధాన్యం**
**- హుస్నాబాద్ లో మంత్రి పొన్నం, కలెక్టర్ హైమావతి పర్యటన**

**జన సముద్రం న్యూస్, కోహెడ, అక్టోబర్ 30 :(కోహెడ ప్రసాదరావు)**





సిద్దిపేట జిల్లాలో మొంథా తుఫాన్ భారీ నష్టాన్ని కలిగించింది. జిల్లాలోని పలు మండలాల్లో రైతులకు అపార నష్టం మిగిలించింది. వరి కోతలు పూర్తి అయిన పలుచోట్ల ధాన్యం నిలువలు తడిసి ముద్దయ్యాయి. ఇంకా కోతలు పూర్తికాని పొలాల్లో భారీగా వరదనీరు చేరడంతో నీట మునిగాయి. జిల్లాలోని హుస్నాబాద్ లో మార్కెట్ యార్డులో నిలువ ఉంచిన ధాన్యం డ్రైనేజీలో కొట్టుకొని పోయింది. వీరవ్వ అనే మహిళ కు చెందిన ఐదు ట్రాక్టర్ల ధాన్యం మార్కెట్ యార్డులో కి చేర్చగా బుధవారం నాటి తుఫాను వర్షం భారీగా పోవడంతో వరద చేరి ధాన్యం డ్రైనేజీ పాలు కావడంతో ఆమె కన్నీరు మున్నీరుగా విలపించడం కలచివేసింది. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ హైమావతి, ఆర్డీవో రామ్మూర్తి లు సందర్శించారు. మధ్యాహ్నం మంత్రి పొన్నం ప్రభాకర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తనకు న్యాయం చేయాలంటూ సదరు మహిళా రైతు మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ హైమావతి కాళ్లపై వేడుకోవడం కనిపించింది. అన్ని విధాల అదుకుంటామని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పి ఆమెను మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ఓదార్చారు. తక్షణ సహాయముగా మంత్రి పొన్నం ప్రభాకర్ పది వేల రూపాయలను అందించాలని అధికారులను ఆదేశించారు. వర్షం వల్ల నష్టపోయిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రైతులెవ్వరు అధైర్యపడవద్దని తడిసిన ధాన్యాన్ని సహితం కొనుగోలు చేస్తామని అన్నారు. ఇప్పటికే కోతలు పూర్తయి ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. కాగా పలు మండలాల్లో మొంథా తుఫాన్ తాకిడికి భారీ వర్షాలు కురిసే వాగులు వంకలు పొంగిపొర్లాయి. కోహెడ నుండి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారిలోని ఇందుర్తి వాగు పొంగిపొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

మొంథా తుపాన్ ప్రభావంతో బుధవారం రోజంతా హుస్నాబాద్ ప్రాంతం కురిసిన దాదాపు 30 సెంటీమీటర్ల భారీ వర్షానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొట్టుకుపోవడం, పూర్తిగా నానిన ప్రాంతాన్ని తొలుత గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,

నిన్న ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షానికి వ్యవసాయ మార్కెట్ గోదాం లోని వెనక ప్రహరీ గోడ కింది భాగంలో గోదాం నీరు బయటికి వెళ్ళే మార్గం వద్ద పోతారం నుండి దాదాపు 3 కిలోమీటర్ల ప్రాంతం నుండి వరద బిన్నంగా గోదాం లోపలికి రావడం తో గోదాం లో నీరు చేరి ధాన్యం పూర్తిగా నానడం, కొట్టుకుపోవడం జరిగిందని తెలియగానే నిన్న సాయంత్రం ఆర్డీఓ రామ్మూర్తి, మార్కెటింగ్ అధికారులు అప్రమత్తమై ప్రహరీ గోడను 2 మీటర్ల పొడవు పూర్తిగా తొలగించడం వల్ల నీరు బయటికి వెళ్లిందని తెలిపారు. గోదాం లో దాదాపు 1500 క్వింటాళ్ల వరి ధాన్యం కొట్టుకుపోవడం జరిగిందని ప్రాథమిక సమాచారం. మార్కెటింగ్అధికారులు తడిసినది, కొట్టుకుపోయిన, మొలకెత్తిన ధాన్యం వివరాలు నమోదు చెయ్యాలని ఆదేశించారు. ఆ సమాచారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియ చేపడతాం అని తెలిపారు. రైతులు నానిన ధాన్యాన్ని ఆరబోసుకోవాలని తేమ తగ్గిన వెంటనే గన్నిలలో నింపితే కొట్టుకుపోకుండా ఉంటుందని రైతులకు తెలిపారు. వాతావరణ శాఖ మొంథా తుపాన్ ప్రభావం గూర్చి గత కొన్ని రోజులుగా ప్రచార మాధ్యమాల ద్వారా సమాచారం చేరవేశామని అన్నారు . రైతులు హార్వెస్టింగ్ చేసి వెంటనే మార్కెట్ గోదాం కి తీసుకురావడం వలన ఆరా బెట్టడానికి చాలా రోజుల పడుతుందని రైతులు వ్యవసాయ వ్యవసాయ క్షేత్రాలలో ఆరా బోసి తేమశాతం రాగానే గోదాంకి తీసుకురావాలని జిల్లా రైతులకు సూచించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, డిఎం మార్కెటింగ్ నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆయా శాఖల అధికారులు , రైతులు తదితరులు ఉన్నారు.

# పేద ప్రజలకు గృహకల్పనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం

**- లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్స్ అందజేత**
**- ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ - గూడూరు భాస్కర్ రెడ్డి**





**రంగారెడ్డి జిల్లా న్యూస్ జనసముద్రం అక్టోబర్ 30**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల గృహ స్వప్నాన్ని సాకారం చేయాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మరియు శాసనసభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారంతో కడ్తాల్ మండల కేంద్రంలో అర్హులైన లబ్ధిదారులకు కాంగ్రెస్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే పరమావధని, ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కలగాలనే ఆత్మీయతతో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిఆధ్వర్యంలోప్రభుత్వంముందుకుసాగుతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు గృహ నిర్మాణానికి కావాల్సిన ఆర్థిక సహాయం అందించడం ద్వారా సామాజిక సమానత్వం దిశగా ప్రభుత్వం ముందడుగు వేసిందని పేర్కొన్నారు.

అలాగే, పేద కుటుంబాలకు గృహం కేవలం ఇల్లు కాదు, అది వారి గౌరవప్రదమైన జీవితానికి పునాది అని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రతి పేద కుటుంబం జీవితంలో వెలుగు నింపుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు స్పందిస్తూ ఇది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ప్రజలతో ఉన్న బంధం వల్లే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల మనసుల్లో నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మయ్య, జహంగిర్ అలి, జంగీర్ బాబా, బిక్షపతి, యాదయ్య, బుచ్చయ్య, మల్లయ్య, శ్రీను, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా, నాయకులు పారేష్, నరసింహ,రమేష్,సత్యం, శ్రీశైలం, నరేష్, వెంకటేష్, పాండు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతం

## ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 30**




మహబూబాబాద్ జిల్లాలో రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు నెంబర్స్మెంట్ విడుదల చేయాలని జిల్లా కేంద్రములో నిరసన

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8500 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో విద్యాసంస్థల బందును నిర్వహించారు.. అనంతరం జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్లో స్కాలర్షిప్లు విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేశారు..

ఈ సందర్భంగా పట్ల మధు మాట్లాడుతూ..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.. పెండింగ్ లో స్కాలర్షిప్ మరియు రిటంబర్స్ మెంట్ ఉండడంవల్ల పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారిందని విమర్శించారు.. ప్రైవేట్ కళాశాలలో స్కాలర్షిప్లు విడుదల కాకపోవడం వల్ల విద్యార్థుల దగ్గర నుండి బలవంతంగా వసూలు చేస్తున్నారని అన్నారు..

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకిబుద్ధిచెప్పేవిధంగావిద్యార్థులు వ్యవహరించాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కొడవండ్ల ఉదయ్ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షుడు పవన్ పట్టణ నాయకులు అఖిల్, వినయ్, ప్రమోద్, వెంకన్న, యాకన్న తదితరులు పాల్గొన్నారు

# అక్టోబర్ 31న ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయండి

## జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి అజయ్ సారధి రెడ్డి రేషపల్లి నవీన్ పిలుపు





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ పట్టణ పరిధిలో అక్టోబర్ 30**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించి నాటినుండి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం అనునిత్యం ఉద్యమిస్తున్న ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం రేపు అక్టోబర్ 31న మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు వందలాదిమంది కార్మికులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తారు. ఈ దేశంలో స్వాతంత్రానికి ముందు ఆవిర్భవించి దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై అనునిత్యం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఏఐటియుసి అని పిలుపునిచ్చారు

కార్మికులకు భద్రత కార్మిక సంక్షేమ బోర్డు సంఘటితరంగా అసంఘటితరంగా కార్మికుల హక్కుల కోసం యాజమానుల దగ్గర నిరంతరం పోరాడుతూ ఉద్యమిస్తూ ముందుకు పోతున్న ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు 4 లేబర్ కోడ్ లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి అన్నారు కనీస వేతనం 26వేల రూపాయలు కార్మికులకు ఇవ్వాలన్నారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులనుప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏఐటిసి ఆధ్వర్యంలో కార్మికుల కోసం వారి హక్కుల కోసం ఉద్యమిస్తున్నామన్నారు ఏఐటియుసి పోరాటాలు కు ఆకర్షితులై అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లుఇతరకార్మికులుఏఐటీసీలో చేరుతున్నారన్నారు ఈ సందర్భంగా యాజమాన్యాలతో కొట్లాడి కార్మికులకు రేట్లు పెంచుతున్నామన్నారు ముఖ్యంగా వీధి వ్యాపారుల కోసం గుంచి దారుల కోసం అనేక పోరాటాలు వారి పక్షాన చేశామన్నారు భవిష్యత్తులో ఏఐటియుసి కార్మికులకు అండగా ఉంటుందన్నారు రేపు జరిగే ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని వందలాది మంది కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

# అమ్మ పేరుతో ఈ రోజు వరకు 15వేల మొక్కలు నాటిన ప్రజా హృదయం..

## మా ఇంటికి వచ్చిన సుజాతకు మొక్కలు ఇచ్చిన దైద స్రవంతి....



**మహబూబాబాద్ జిల్లా జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో లెనిన్ నగర్ కు చెందిన దొంతరబోయిన సుజాత కు 10 మొక్కలు ఇచ్చారు.

ఈ సంధర్భంగా వెంకన్న మాట్లాడుతూ.....

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ఏప్రిల్ ఒకటో తేదీన పిలుపు ఇచ్చారు. ఈ పిలుపుతో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఆధ్వర్యంలో ఒక లక్ష మొక్కలు నాటలని లక్ష్యంతో ఇప్పటి వరకు 15 వేల మొక్కలు నాటనని హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న అన్నారు.

ప్రకృతి వైపరిత్యాలు ఎంత భయంకరంగా ఉంటాయో మనం ఈ రెండు రోజులల్లో చూశామని ఈ లాంటివి జరగకుండా ఉండాలి అంటే ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కు హాని కలిగించే వస్తువులను నిషేధించాలని చెట్లను నరకడం ఆపాలనికోరుతూప్రకృతినీసంరక్షించే కార్యక్రమాలల్లో మీరు పాల్గొని మిగితవారిని కూడా భాగస్వాములను చేసి జీవ వైవిధ్యాన్ని కాపాడాలని.సమస్త జీవ జాతులు కలిస్తేనే జీవ వైవిద్యం అవుతుంది అని అసలు జీవవైద్యం అంటే చాలా మందికి తెలియదనీ మీకు జీవ వైవిద్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం కూడా ముఖ్యమని తేలిపారు

జీవ వైవిద్యం మూడు ప్రధాన రకాలుగా ఉంటుంది?

ఒకటి జన్ను వైవిద్యం......ఒకే జాతిలోని వివిధ జీవుల మధ్య ఉండే జన్యుపరమైన వ్యత్యాసాలను ఇది సూచిస్తుంది. ఈ వైవిద్యం జీవులకు మారుతున్న పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా మారడానికి సహాయపడుతుంది.

రెండు జాతుల వైవిద్యం....... ఒక ప్రాంతంలోని వివిధ జాతుల సంఖ్యను ఇది సూచిస్తుంది. జీవ వైవిద్యం యొక్క ప్రాథమిక కొలతలలో ఇది ఒకటి.

మూడు పర్యావరణ వ్యవస్థ వైవిద్యం... .భూమిపై ఉన్నవివిధరకాలపర్యావరణవ్యవస్థల(ఉదాహరణకు. అడవులు.ఎడారులు.పర్వతాలు.సముద్రాలు.నదులు. మొదలైనవి )వైవిధ్యాన్ని ఇది సూచిస్తుంది వివిధ పర్యావరణ వ్యవస్థలు విభిన్న జీవులకు అవాసాలను అందిస్తాయి. ఇవ్వి అన్ని కలిస్తేనే జీవ వైవిద్యం అంటారు.ఇప్పటికైనా అంతరించి పోతున్న జీవ జాతులను కాపాడి రాబోయే భావితరాలకు మన గురించి చెప్పుకొనే ఒక మంచి వాతావరణాన్ని అందిద్దాం.

# వర్షాలతో నష్టపోయిన పంటలను సందర్శించిన సిపిఐ బృందం

## రైతులకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలని సిపిఐ పార్టీ డిమాండ్

**జనసముద్రం న్యూస్ 30 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం**





సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ.. వేలాది ఎకరాల్లో పంట నష్టం వరి మొక్కజొన్న పత్తి మిర్చి కంది చిరుధాన్యాలు హనుమకొండ జిల్లాలో దాదాపు అన్ని మండలా కేంద్రాలో పాటు అన్ని గ్రామాలలో వరి మొక్కజొన్న పత్తి ఇతర పంటలు తుపాను వలన ఎలుకతుర్తి మండలంలోని గోపాల్పూర్ లో ఊట్కూరి ప్రభాకర్ కు చెందిన కోళ్ల ఫామ్ కు నీళ్లు వచ్చి దాదాపుగా మూడు లక్షల విలువ చేసే కోడి పిల్లలు చనిపోవడం జరిగింది అదేవిధంగా పెండ్యాల సాంబయ్య వరి రెండెకరాలు నేలకొరవడం పోలేని శ్రీనివాసరావు వరి నీటా మునగడం జరిగింది అదేవిధంగా పెండ్యాల నాగరాజు 3 లెగ దూడలు తాళ్లవాగు లో కొట్టుకపోవడం జరిగింది బావుపేటకు చెందిన పోలాటి సంపత్ రావు 150 వరి బస్తాలు కొట్టుకపోవడం జరిగింది ఇలాంటివి ఎన్నో ఆస్తి నష్టం జరిగిందని ఆయన అన్నారు తుపాను ఈ రాష్ట్రాన్ని నిండుగా ముంచిందని ప్రభుత్వం ఈ తుపాను జాతీయ విపత్తుగా ప్రకటించాలని రాష్ట్రవ్యాప్తంగా కొట్టిన భారీ వర్షాలతో చేతికివచ్చిన పంటలు వరి మొక్కజొన్న పత్తి మిర్చి కంది చిరుధాన్యాలు రైతాంగాన్ని కోల్కోలేని అపారమైన నష్టం వాటిలిందని దీన్ని ప్రభుత్వం వెంటనే జాతీయ విపత్తుగా ప్రకటించి రైతుల కు ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వుట్కూరి రాములు, దళిత హక్కుల పోరాట జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్, సిపిఐ గ్రామ కార్యదర్శి సూర మొగిలి, సహాయ కార్యదర్శులు జూపాక రవీందర్, కర్రే రాజు, రైతులు కోదాటి రాజేశ్వరరావు,చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డి గూడ ఏరియాలో కాంగ్రెస్సేవాదళ్.

## ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నవీన్ యాదవ్ గెలిపించాలని విస్తృత ప్రచారం..







**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డి గూడ ఏరియాలో కాంగ్రెస్సేవాదళ్ ఆధ్వర్యంలో బూతు నెంబర్ 281 282 280 లో ప్రచార కార్యక్రమం ఉదయం సాయంత్రం డోర్ టు డోర్ ఓటర్స్ ను కలిసి చేయి గుర్తుకే వేయాలి ఓటర్లు కలసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చే గుర్తుకే ఓటేయాలని ప్రజలకు కోరడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉచిత బస్సు మహిళలకు 200 యూనిట్లు కరెంటు మాఫీ రైతు రుణమాఫీ రేషన్ కార్డులు సన్నబియ్యం ఎన్నో కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం యనమల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి వర్యులుగారి నాయకత్వంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇంకా మరెన్నో కార్యక్రమాలు తీసుకుంటారని కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కొరకు కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించి మీటింగ్ నిర్వహించి ప్రచార కార్యక్రమం జరుగుతుంది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ అబ్జర్వేర్ P ప్రమోద్ కుమార్ పిసిసి జనరల్ సెక్రెటరీ కసుబా శ్రీనివాస్ రాష్ట్రసేవాదళ్ కార్యదర్శి సోమాజిగూడ డివిజన్ ఇంచార్జ్ పిట్టల బాలరాజ్ కోకన్వీనర్ శకుంతల రెడ్డి శ్రీదేవి బోనగిరి పట్టణ సేవాదాల అధ్యక్షులు ధాకూరి ప్రకాష్ సేవాదళ్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఏం డి అఖిల్ కళ్యాణ్ ఎండి సిరాజ్ శ్రీనివాస్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులదినోత్సవం సందర్భంగా,

## రక్తదాన శిబిరం నిర్వహించారు.



**మల్కాజిగిరి జనముద్రం న్యూస్ అక్టోబర్ 30**

మల్కాజిగిరి పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్ ఆదేశాల మేరకు, నేడు 30-10-2025 ఉదయం 09:00 గంటలకు, మాల్కాజిగిరి జోన్ పరిధిలోని 11 పోలీస్ స్టేషన్లు కలిసి ప్రసాద్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో వీఎన్ఎస్ గార్డెన్, మల్లాపూర్, నాచారం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 529 మంది సివిల్ సభ్యులు మరియు పోలీస్ అధికారులు పాల్గొని రక్తదానం చేశారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సమాజానికి సేవ చేయడం ద్వారా వారి స్ఫూర్తిని కొనసాగించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు: పి.వి. పద్మజ, ఐపీఎస్, డీసీపీ మాల్కాజిగిరి జోన్ ఎస్. చక్రపాణి, ఏసీపీ మాల్కాజిగిరి డివిజన్ వై. వెంకటరెడ్డి, ఏసీపీ కుషాయిగూడ డివిజన్

మాల్కాజిగిరి జోన్‌కు చెందిన అన్ని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది ఈ సందర్భంగా అధికారులు రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ఈ మహత్తర సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# వెంకటాపురం మండలంలో విద్యుత్ అంతరాయం



**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, అక్టోబర్ 30:**

వెంకటాపురం మండలంలోని హెచ్‌పీ గ్యాస్ గోదాం వద్ద ఉన్న పెద్ద మర్రి చెట్టు కొమ్మ గురువారం ఉదయం విరిగిపడటంతో విద్యుత్ సరఫరా తీవ్రంగా దెబ్బతింది. ఉదయం 8 గంటల ప్రాంతంలో జరిగిన ఈ ఘటనతో మండల కేంద్రం విద్యుత్ లేక చీకటిలో మునిగిపోయింది. చెట్టు కొమ్మ నేరుగా విద్యుత్ లైన్లపై పడటంతో లైన్లు దెబ్బతిన్నాయి. ఫలితంగా ఇళ్లు, దుకాణాలు విద్యుత్ లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వ్యాపారులు కార్యకలాపాలు నిలిపివేయాల్సి వచ్చింది. సమస్యను గుర్తించిన గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది వెంటనే చెట్టు కొమ్మలను తొలగించారు. విద్యుత్ శాఖ అధికారులు ఘటనాస్థలానికి చేరుకొని మరమ్మత్తు పనులను వేగవంతం చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రాత్రి సమయానికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

# వరీ మొక్కజొన్న పంట భారీ వర్షాలు కారణంగ పడిపోయిన

## ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం కాచనపల్లి గ్రామాలలో సందర్శించడం జరిగింది





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో

రైతులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్షిక రాజు దెబ్బతిన్న పంటచెలను పరిశీలించడం జరిగింది

కిష్టాపురం మోట్లగూడెం మూల పోచారం రామన్నపేట కాచనపల్లి గ్రామపంచాయతీ గ్రామాలలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురవడంతో వాగు పొంగిపొర్లడంతో పంటపోలాలపై భారీగా వరద రావటంతో పూర్తిగా వరి చేను నష్టం సందర్శించి రైతుల వద్దకు వెళ్లి వారి యొక్క పంటల నష్టాన్ని కూడా పరిశీలించడం జరిగింది పంటలు మునిగి పూర్తిగా పడిపోయింది తడిసిన మొక్కలు వచ్చిన మొక్కజొన్నలను శేట్లు కొనుగోలు చేయట్లేదని రైతుల ఆందోళన చెందుతూ ప్రభుత్వ కొనుగోలు చేయాలని ప్రభుత్వ మద్దతు దారా తడిసిన మొక్కజొన్నలు కూడా కొనుగోలు చేయాలని రైతులు కోరుకుంటున్నారు వారు పర్షిక రాజు మాట్లాడుతూ తడిసిన వరి మొక్కజొన్నలు ప్రభుత్వం దృష్టికి బయ్యారం మండల ఎమ్మార్వో వ్యవసాయ అధికార దృష్టికి తీసుకెళ్తానని చెప్పి మీరు ఆందోళన చెందవద్దు ధైర్యంగా ఉండండి ప్రభుత్వం ఆదుకుంటుంది అని మాట్లాడారు

# ధ్వంసమైన చెత్త రిక్షా ఆటో స్థానంలో కొత్త ఆటో

## ఇప్పిస్తానని మాట ఇచ్చిన మైనంపల్లి హనుమంతరావు



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30**

మల్కాజిగిరి గౌతమ్ నగర్ మల్లికార్జున నగర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న గుట్టపై నుంచి ప్రమాదవశాత్తు పెద్ద బండరాయి ఇంటింటికి సేకరించే ఆటో చెత్త రిక్షా పై పడటంతో అదీ ధ్వంసం అయింది సమాచారం తెలుసుకున్న మల్కాజిగిరి సర్కిల్ బి బ్లాక్ అద్యక్షులు వెంకటేశ్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు

ఈ సందర్భంగా మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు స్పందించిన మైనంపల్లి హనుమంతరావు బాధితులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ధ్వంసమైన చెత్త రిక్షా ఆటో స్థానంలో కొత్త ఆటో ఇప్పించడానికి చర్యలు చేపడతారని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా బాధితులకు వెంకటేష్ యాదవ్ భోజనం సౌకర్యం కల్పించారు

# సోమాజిగూడ డివిజన్లో అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం

## ఇంటింటా ప్రోగ్రాం పాల్గొన్న పిట్టల బాలరాజ్



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:"**

సోమాజిగూడ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటా తిరిగి చేయి గుర్తుకొట్టాలని కాంగ్రెస్ పార్టీ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధి బాటలో ఉంటారని ముఖ్యమంత్రి వర్యులు యనమల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి నాయకత్వంలో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రచార భాగంలో గెలుపు కొరకు సేవాదళ్ వాలంటరీస్ పాల్గొనడం జరిగింది రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారు వ ఆదేశంతో మరియు జూబ్లీహిల్స్ అసెంబ్లీ కోఆర్డినేటర్స్ సురేందర్ ప్రాంతంలో ప్రచార కార్యక్రమం అభ్యర్థి గెలుపు కొరకు పాల్గొన్నారు జై కాంగ్రెస్ ప్రోగ్రాం పాల్గొన్న పాల్గొన్నవారు సోమాజిగూడ డివిజన్ కాంగ్రెస్ సేవ దళ్ ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ డివిజన్ కో ఇంచార్జ్ శకుంతల రెడ్డి సేవ దళ్ ఆర్గనైజర్ ప్రమీల ప్రకాష్ ఉపేందర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ధైర్యం చెప్పిన జగిత్యాల ఎమ్మెల్యే




**జగిత్యాల అక్టోబర్ 30 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపులో గల ఎస్సీ బాలుర హాస్టల్ లో ఇటీవల ఎనిమిదవ తరగతి చదువుతున్న హిమేష్ చంద్ర అనే విద్యార్థికి హాస్టల్ బిల్డింగ్ పై పిడుగు పడి తీవ్ర గాయాలు కాగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్సీ బాలుర హాస్టల్ ను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలు తెలుసుకొని,పిడుగు పాటుకు దగ్దం అయిన గదిని పరిశీలించి,వసతి గదులు,వంట గది పరిశీలించి, హిమేష్ చంద్ర హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో మెరుగైన చికిత్స పొందుతూఉన్నాడని ప్రాణాపాయంలేదని ఈసందర్భంగా విద్యార్థులకు ధైర్యం చెప్పిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సంపత్ కుమార్,మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు,mrps నాయకులు బాలే శంకర్ దుమల రాజ్ కుమార్, దుమాల గంగారం, సురుగు శ్రీనివాస్,బొల్లి అనిల్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నిన్న కురిసిన వర్షం కారణంగా నెలకొరిగిన పొలలు

**- నష్టపోయిన రైతులను తక్షణ ప్రభుత్వం ఆదుకోవాలి**
**- మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 30**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో తుఫానుప్రభావంతో చేతికి అందిన పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే అంచనా వేసి పరిహారం చెల్లించి ఆదుకోవాలి మానుకోట మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. విత్తనాల దగ్గర నుంచి ఎరువుల వరకు అనేక విధాలుగా రైతులు ఈ ప్రభుత్వంలో కష్టాలు ఎదుర్కొని ఆరుగాలం కష్టపడి పండించిన పంట మరికొద్ది రోజుల్లో కోత దశకు వస్తున్న నేపథ్యంలో ఈ తుపాను కారణంగా నియోజకవర్గంలో అనేకచోట్ల వరిచేను నీలమట్టం కావడం రైతులు పార్టీ నాయకుల ద్వారా తన దృష్టికి వచ్చిందన్నారు.
ఈ మేరకు గురువారం స్థానిక మండల నాయకులతో కలిసి కేసముద్రం మండలం ధనసరి గ్రామంలో నీలమట్టమైన వరి పంటను ఆయన పరిశీలించారు తక్షణమే సంబంధిత అధికారులు నష్టపరిహారాన్ని అంచనా వేసి బాధిత రైతులకు చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొంద్రెడ్డి రవీందర్ రెడ్డి, బానోతు వెంకన్న నాయక్, బిర్రు వెంకన్న, బానోత్ శ్రీను నాయక్, బండారు గోపి, వంగల అశోక్, భానోత్ భీమన్న, గణేష్,బాధవత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
## - బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ డిమాండ్



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

ఇటీవల కురిసిన భారీ తుఫాన్ ప్రభావంతో వర్షం పడి జిల్లాలోని అనేక పంటలపై ప్రభావం చూపింది ముఖ్యంగా కోతకు వచ్చినటువంటి వరి పంట నేలమట్టమై పంటను కోసే పరిస్థితులు లేనందున రైతులు పెట్టినటువంటి పెట్టుబడి రానటువంటి పరిస్థితిలో తుఫాన్ ముంచేసింది అదేవిధంగా ఏరే దశలో ఉన్నటువంటి పత్తి పంట వర్షంతో పూర్తిగా దెబ్బతిన్నది పత్తి చెట్టు నుండి పత్తి పంట తీసే పరిస్థితులులేవు, పత్తి మొగ్గలు పూర్తిగా భూమి పాలైనవి మొక్కజొన్న పూర్తిగా నేలమట్టమయింది అకాల తుఫాన్ అనేక పంటలపై పడి రైతులు అప్పులలో కూర్కపోయే పరిస్థితికి తెచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రతి ఎకరానికి ముప్పై వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## దశ దినకర్మకు హాజరై నివాళులు అర్పించిన
## చిలుకూరు టిడిపిమాజీ సర్పంచ్ పరిమి బెంజిమెన్



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 30,**

మధిర మండలం దెందుకూరు గ్రామ వాసి దోర్నాల కిషోర్‌లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి దశదినకర్మకు హాజరై నివాళులు అర్పించిన చిలుకూరు టిడిపి మాజీ సర్పంచ్ పరిమి బెంజిమెన్‌లి . ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అన్నివేళలా మా సహకారం ఉంటుందని ఈ సందర్భంగావారు తెలియజేశారు. .
ఈ కార్యక్రమంలో మేకల కరుణాకర్ సగుర్తి రమేష్ దోర్నాల భద్రి బొడ్డు నాగరాజు దోర్నాల కృష్ణ కొండూరి రామకృష్ణ దోర్నాల రమేష్ దోర్నాల వెంకటేశ్వర్లు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ ప్రభాకర్ గారిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 30,**

మధిర మండలం ఎంఈఓ గా పనిచేస్తున్న వై. ప్రభాకర్ గారు ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో మధిర పట్టణ కాంగ్రెస్ నాయకులు ఈరోజు వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎంఈఓ ప్రభాకర్ గారిని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణగుప్త జిల్లా కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, 14వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మాగం ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## జర్నలిజం విలువలను కాపాడాలి

**- అధికారి వివరణ లేకుండా తప్పుడు వార్తలు రాస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం**
**- మీడియా సమావేశంలో తహసిల్దార్ రాంబాబు**



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 30,**

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర ప్రాంతంలో పనిచేస్తున్న అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని తహసిల్దార్ రాంబాబు తెలిపారు ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు అధికారులపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు.కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియాలో అధికారులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు వార్త రాసేటప్పుడు సంబంధిత అధికారి వివరణ తీసుకోవడం జర్నలిస్టుల ప్రధాన విధి. దీనిని మరిచి అధికారుల వివరణ లేకుండా తప్పుడు కథనాలను సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేస్తున్నారు. అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని తహసిల్దారు రాంబాబు తెలిపారు.

## ప్రభుత్వ హాస్టల్స్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి: మెనూ సక్రమంగా అమలు చేయాలి

**.- ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అధ్వానంగా ప్రభుత్వ హాస్టల్ మారుతున్నాయి**
**- కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన ప్రభుత్వ హాస్టల్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మసకబారుతున్నాయి.**
**.తక్షణమే కాస్మొటిక్,మెస్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయాలి**
**- .ప్రభుత్వం మొద్దునిద్రను వీడి మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి**
**- బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**




**జనసముద్రం న్యూస్ అక్టోబర్. 30.**
**నల్గొండ జిల్లా. దేవరకొండ**

ఎస్సీ,బీసీ,ఎస్టీ హాస్టల్లో విద్యార్థులకు మెనూ సక్రమంగా అమలుచేయాలనిబిఆర్ఎస్వీదేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని బీసీ హాస్టల్ ను బిఆర్ ఎస్వీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.
ప్రభుత్వహాస్టల్స్‌లోమౌలికసదుపాయాలుకల్పించాలి అనిఆయన కోరారు.
ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అధ్వానంగా ప్రభుత్వ హాస్టల్ మారుతున్నాయి అని ఆయన అన్నారు.
కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన ప్రభుత్వ హాస్టల్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మసకబారుతున్నాయి అని ఆయన అన్నారు.తక్షణమే కాస్మొటిక్,మెస్ చార్జీలు ప్రభుత్వం విడుదల చేయాలి అని డిమాండు చేశారు.బీసీ,ఎస్టీ, ఎస్సీ సంక్షేమ హాస్టల్స్ ను ప్రభుత్వం గాలికి వదిలి వేసింది అని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్వీ మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, చాట్ల ప్రశాంత్,అనిల్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## తుఫాను ప్రభావానికి దెబ్బతిన్న మునగ తోటలు, వివిధ పంటలు , నష్టపోయిన రైతులు, నష్ట పరిహారం ఇవ్వాలి

**- నష్టపోయిన రైతులకు పంట బీమా అందించాలి,**
**- పరిశీలించిన సిపిఎం పార్టీ బృందం,**



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 30,**

తుఫాను ప్రభావంతో వీచిన వీధులు గాలుల కు మునగ తోట లునూ వివిధ పంటలను పడిపోయి రైతులు పూర్తిగా నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎరుపాలెం మండల పరిధిలోని రామాపురం తదితర గ్రామాల్లోని మునగ తోటలను, పత్తి, మిరప, వరి వివిధ క్షేత్రస్థాయిలో సిపిఎం పార్టీ బృందం పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల లో రైతులకు ఉచితంగా పంట బీమా కల్పిస్తానని హామీ ఇచ్చారని రైతులకు ఇచ్చిన హామీ కలగానే మిగిలిపోయిందని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూస్తుందని ఈ తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి పంటలకు నష్టపరిహారంప్రతి ఎకరంకి 40 వేలు అందించి రైతులుఆదుకోవాలని డిమాండ్ చేశారు.
క్షేత్రస్థాయిలోమండల వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు వర్షాల ప్రభావానికి పత్తి వరి మొక్కజొన్న మునగా తదితర పడిపోయిన పంటలను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగులవంచ వెంకటరామయ్య,లగడపాటి వెంకట్రావు, కొండపాటి శివయ్య, నరేంద్ర రైతులు పెండ్లి నారాయణరావు, నరసింహారావు, కటకం వెంకటరెడ్డి,వెంకట్రావు, వేణు తదితర రైతులు పాల్గొన్నారు.

## దళితుల భూమి కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**- కులం పేరుతో దూశిస్తున్న వ్యక్తులపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**
**- దళితుల ఉల్వల పంట పొలం నాశనం చేసిన వ్యక్తులపై వ్యవసాయం చట్టం యాక్ట్ ప్రకారం కేసు లు నమోదు చేయాలి**
**- ఎస్సి ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయనున్న బాధితులు**
**- దళితులపై జరిగిన దాడిని ఖండించిన ఎస్సి ఎస్టీ విజిలెన్స్ కమిటీ ప్రతినిధులు**





**భువనగిరి,అక్టోబర్ 29 జన సముద్రం న్యూస్**
**యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం లోని రాయగిరి,గ్రామం లో కీ శే,తోట రామయ్య కు సర్వే నెంబర్ (177/లూ,1)..లో 2ఎకరాలు 10గుంటలుభూమి ఉంది.గత కొద్ది,సంవత్సరాలుగా దళితులు కాస్తూ కబ్జా కలిగి ఉన్నారు.నూతన పాస్ బుక్కులు,కూడ మంజూరు అయ్యాయి.
గత కొద్దిరోజుల క్రితం పొలం లో ఉల్వల పంట వేసుకొని సాగు చేసుకుం టున్నారు.నిన్న హటాత్తుగ శివకాంత్ చంద్రకాంత్ మరియు అతడి అనుచరులు కొంతమంది రౌడీ షీటర్లను తీసుకొని,వచ్చి పొలం కబ్జా చేయడానికి ప్రయత్నం చేసారు.పంట పొలం నాశనం చేసి పొలంలోనే కుర్చీలు వేసుకొని దర్జాగా కూర్చొని మద్యం సేవించారు.ఆడ వాళ్ళం అని కూడ చూడకుండా మాదిగ లంజెల్లారా మీరు ఇక్కడినుండి వెళ్లిపోండి,లేకుంటే ఇదే భూమిలో పాతేస్తాం మమ్ములను ఎవ్వరు చేయలేరని మమ్మల్ని కులం పేరుతో తీవ్ర పరుశ పదజాలంతో దూశించారని మా పై దాడి కూడా చేసారని
బాధితులు,పట్టేదారులు శోభ టి,రేణుక ఎం,అండాలు పి లక్ష్మి,మీడియా కు తెలిపారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము దళితులం మా తాత తోట రామయ్య పొలాన్ని శివకాంత్ రవికాంత్ మరియు ఇతర రౌడీ షీటర్లు కొంతమంది కలిసి మా పొలాన్ని,నాశనం చేసి మమ్మల్ని కులం పేరుతో దూశించారని వెంటనే, 100నెంబర్ కు ఫోన్ చేసి పోలీసు కంప్లైంట్ ఇచ్చాము. పోలీసులు వచ్చి మమ్మల్ని రక్షణ కల్పించి మా దళితుల కు అండగా నిలబడ్డారు..మా భూమి కొలవడానికి మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సర్వేయర్ ని పిలిచాము.సర్వే చేయనియకుండా అధికా రులను మరియు విలేకరులను కూడా బెదిరించారు. మేము వెంటనే రూరల్ పోలీస్ స్టేషన్ లో మరియు తహసీల్దార్ కార్యాలయం లో కంప్లైంట్ చేసాము.మా దళితుల భూమి మా పేరు మీద పౌతిచేయాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ ని ఆర్డీఓ ని తహసీల్దార్ ని మాదళితులకున్యాయం చేయండి.అని వేడుకున్నారు. పౌతి కోసం 5నెలలుగా మీ సేవలో దరఖాస్తు చేసుకున్న పౌతి చేయడం లేదని అన్నారు.అదే విధంగా మా అన్న రిటైర్డ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ముసలి వ్యక్తి అని కూడా చూడకుండా కులం పేరుతో దూశించి ఆయనతో కూడ దుర్భాషలాడారని అన్నారు.
అలాగే,శివకాంత్ చంద్రకాంత్ లకు 177,సర్వే నెంబర్ లో ఒక్కటే ఎకరం భూమి ఉందని వాళ్ళు 5ఎకరాలు కబ్జా చేసి కడిలు నాటుకున్నారని మేము రెవిన్యూ ఇన్స్పెక్టర్ అధికారి కి తెలియజేసిన పట్టించుకోలేదని కబ్జా దారులకు వత్తాసు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.తమకు న్యాయం చేసి పౌతి చేయగలరని కోరారు..

## ప్రజలు సహకరిస్తే క్షయ వ్యాధి నివారణ సులభం...



**- గంగారంలో క్షయ వ్యాధి నిర్ధారణ ప్రత్యేక శిబిరం..**
**- లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టీ.ప్రసన్న.**



**జనసముద్రం న్యూస్ 30 అక్టోబర్ బిజినపల్లి**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాను సారం లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గురువారం నాడు గంగారం గ్రామంలో నిర్వహిస్తున్న క్షయ వ్యాధి నిర్ధారణ ప్రత్యేక శిబిరాన్ని వైద్యాధికారి డాక్టర్ టి. ప్రసన్న ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం,ఆకలి మందగించడం పలు వ్యాధి లక్షణాలతో ఉన్నవారిని ప్రత్యేకంగా తెమడ పరీక్షలు,ఎక్స్ -రే పరీక్షలు నిర్వహించి క్షయ వ్యాధి నిర్ధారణ చేయడం సులభమని అన్నారు. బిజినపల్లి మండల పరిధిలోని గంగారం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరంలో ఈ రోజు ప్రత్యేక టి.బి. రోగనిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. భారతీయ స్టేట్ బ్యాంక్ వారి నిధులతో భవిష్య భారత్ వారి ఆధ్వర్యంలో టీవీ స్క్రీనింగ్ పరీక్షలు వైద్య సిబ్బంది నిర్వహించారు. శిబిరంలో 116 మందిని సాధారణ పరీక్షలతో పాటు ప్రత్యేక పరీక్షలు నిర్వహించగా అనుమానిత 32 మంది తేమడ పరీక్షలు పంపారు. అనుమానిత రోగులందరికీ ప్రత్యేకంగా ఎక్స్-రే లు తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ తేజస్విని, డాక్టర్ పవన్ కుమార్, ఆరోగ్య కార్యకర్తలు జి. నగేష్, జాకియా బేగం, వైద్యసిబ్బంది సాజిద్ అలీ, ఆమన్, చందు, ఖలీల్ , ఆశా కార్యకర్తలు,వివిధ గిరిజన తండా రోగులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు నాన్ ఓవెన్ సంచి పంపిణీ ,
### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య,

**జనసముద్రంన్యూస్,మంచిర్యాలజిల్లా,అక్టోబర్ 30:**

తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద, అర్హులైన రేషన్ కార్డుదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రాష్ట్రప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని, నవంబర్ 1వ తేదీ నుండి చౌక ధరల దుకాణాలలో రేషన్ కార్డుదారులకు నాన్ ఓవెన్ సంచి అందించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా రేషన్ సన్న బియ్యం కొరకు ఒక వేలిముద్ర, నాన్ ఓవెన్ సంచి కొరకు ఒక వేలిముద్ర ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. ఏ చౌక ధరల దుకాణంలో రేషన్ కార్డు కలిగి ఉన్నారో అక్కడ మాత్రమే వేలిముద్రతో నాన్ ఓవెన్ సంచి ఇవ్వబడుతుందని, పోర్టబిలిటీ విదానం ద్వారా ఇతర షాపులలో రేషన్ బియ్యం పొందే వారికి నాన్ ఓవెన్ సంచి ఇవ్వబడదని, రేషన్ కార్డుదారులు ఈసదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు



# జూబ్లీహిల్స్ ఎల్లారెడ్డి గూడ, ఎన్టీఆర్ జంక్షన్, ఆర్బిఐ క్వార్టర్స్ పరిధిలోని ఏడు పోలింగ్ బూత్ స్థాయి నాయకులతో సమీక్ష సమావేశం




**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపధ్యంలో సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డి గూడ, ఎన్టీఆర్ జంక్షన్, ఆర్బిఐ క్వార్టర్స్ పరిధిలోని ఏడు పోలింగ్ బూతులకు సంబదించిన బూత్ స్థాయి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా బూత్ స్థాయి నాయకులకు ఓటర్ మ్యాపింగ్ పై అవగాహనకల్పిస్తూ దిశా నిర్దేశం చేయటం జరిగింది. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారితో కలిసి ఈ సమావేశంలో కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పొత్నక ప్రమోద్ కుమార్ , పీసీసీ జనరల్ సెక్రెటరీ కసుబ శ్రీనివాస్ రావు టీపీసీసీ అబ్జర్వర్ శ్రీకాంత్ యాదవ్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు ఆరె ప్రశాంత్ గౌడ్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

# అడవి పంది తగిలి బైకు యాక్సిడెంట్



**జనసముద్రం న్యూస్ 30 అక్టోబర్ బిజినపల్లి**

బిజినపల్లి మండల కేంద్రంలో వెలుగొండ గేటు సమీపంలో అడవి పంది తగిలి బైకుపై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. లట్టుపల్లి గ్రామం నుంచి బిజినపల్లి వైపు వస్తున్న శివ బైకుకు అకస్మాత్తుగ అడవి పంది తగిలింది. అటువైపు వస్తున్న స్థానికులు గమనించి క్షేత్ర ఘాత్రుడిని అంబులెన్స్ ద్వారా హాస్పిటల్కు తరలించారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం కొనసాగించిన ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 30)**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గారు భారీ మెజార్టీతొ గెలవాలని లక్ష్యంగా పెట్టుకొని ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం చేస్తున్న ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి నిత్యం అభివృద్ధి పథం లో నిలవాలంటే నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి ?గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ శ్రీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దోమటి నర్సయ్య గారు వైస్ చైర్మన్ శ్రీ గుండాడి రాంరెడ్డి గారు గంభీరావుపేట మండల అధ్యక్షుడు శ్రీ హమీద్ గారు వీర్నపల్లి మండల అధ్యక్షులు శ్రీ భూత శ్రీనివాస్ గారు డైరెక్టర్ మేండే శ్రీనివాస్ యాదవ్ గారు తాజా మాజీ సర్పంచ్ శ్రీ పడిగల రవీందర్ గారు సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీ ఇలియాస్ బాబా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

- దెబ్బతిన్న పంట పొలాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలన
- అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో సిసిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం రుక్మాపూర్ గ్రామంలో నిన్న కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చిన ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం. తదనంతరం చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ, షాది ముభరక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై 26 మంది లబ్ధిదారులకు 26 లక్షల 3016 రూపాయిల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.


# చిన్నారిని ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.30) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల పరిధిలోని చిన్నరావుల పల్లి మాజీ ఉపసర్పంచ్ గూదే సునీత శ్రీశైలం మనవరాలి (తొట్టెల) బారసాల వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.ఈ వేడుకలో బీబీనగర్ పట్టణ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మండల కురుమ సంఘం పెద్దలు జాన సత్యనారాయణ,మంగ అశోక్,ప్రొఫెసర్ సిలివేరి మహేష్,ఎండి మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను నరికి వేసిన వారిపై జరిమాన విధించిన అటవీ శాఖ



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.30)జనసముద్రం న్యూస్:**

భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామ శివారులోని శ్రీ త్రిలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో చెట్లను నరికివేసిన దేవాలయ కమిటీ సభ్యులపై ఇటీవల చర్యలు తీసుకోవాలని తాజ్పూర్ గ్రామస్తులు జిల్లా అటవీ శాఖ అధికారికి ఫిర్యాదు చేశారు.గురువారం రోజున ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్ జరిమానా రూ.12,160 రూపాయలు దేవాలయ కమిటీ పై విధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అటవీశాఖ తెలపకుండా ఎవరైనా చెట్లను నరికి వేసినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

# కల్లాలలో తడిచిన వరి రైతులను పరామర్శించిన బిజెపి మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్




**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి అక్టోబర్ 30**

వేములవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాలలో నిన్నటి రోజున కురిసినటువంటి భారీ వర్షాలతో వరి కొనుగోలు సందర్శించి కల్లాలలో తడిచిన వడ్ల రైతులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ ౦మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పది రోజుల క్రితం కొనుగోలు ఈ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు ఒక్క క్వింటాల్ వడ్లను కూడా కొనలేదన్నారు తక్షణమే ఈ కొనుగోలు కేంద్రాలలో ఉన్న ప్రతి గింజను మ్యాచర్ తో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని ఈ అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చేయాలని భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య పల్లికొండ నారాయణ సోషల్ మీడియా కన్వీనర్ చింతకుంటగౌతమ్ బూత్ అధ్యక్షులు ఆడెపు విజయ్ ఆది జలంధర్ నల్ల వెంకట్ రెడ్డి కల్లెడ్ల నరేష్ బుర్ర వినోద్ బిజెపి నాయకులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవ నిరాసన ర్యాలీని విజయవంతం చేద్దాం




**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 30) :**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వారి ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కేంద్రంలో. వేములవాడ కోర్టు బార్ కౌన్సిల్ హాల్లో భారతదేశ అత్యున్నతమైన న్యాస్థానము సుప్రీంకోర్టులో సి జె ఐ బి.ఆర్ గవాయి గారి పైన జరిగిన దాడిని ఖండిస్తూ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగినది. నవంబర్ 1వ తారీకు నాడు దళితుల ఆత్మగౌరవ మహా నిరసన ర్యాలీని విజయవంతం చేయడం కొరకు రాజన్న సిరిసిల్ల వేములవాడ సిరిసిల్ల బార్ కౌన్సిల్ మెంబర్స్ వెళ్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్ బైరిపాక జయకర్ గారు,మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వి వి రత్నం గారు పాల్గొని మాట్లాడుతూ సి జె ఐ బి.ఆర్ గవాయి గారి పైన జరిగిన దాడి న్యాయ వ్యవస్థ పైన రాజ్యాంగం పైన జరిగిన దాడిగా ఖండించినారు నవంబర్ 1వ తారీకు నాడు హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ విజయవంతం చేయాలని పిలిపించినారు

ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ అధ్యక్షులు గుడిసె సదానందం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జ్ పుట్టా రవి మాదిగ గారు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అవునూరి ప్రభాకర్ మాదిగ గారు, ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ,ఎలగందుల బిక్షపతి మాదిగ,బార్ కౌన్సిల్ మెంబర్స్,ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే
- చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం
- ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావద్దు
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు. గంగాధర వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గంగాధర, మంగపేట, ఇస్లాంపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేసే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, రైతులకోసంనీడ ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాలకు రైతుల వివరాలను నమోదు చేసుకొని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావద్దని, సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్ దూలం బాల గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, తాసిల్దార్ అంబటి రజిత,




ఎండివో రామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, పడాల రాజన్న, సాగి అజయ్ రావు, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, రోమాల రమేష్, పడితపల్లి కిషన్, గుజ్జుల బాపురెడ్డి, గడ్డం అంజయ్య, కరుణాకర్, చందు, మధు, రాచమల్ల భాస్కర్, మంత్రి మహేందర్, శ్రీనివాస్, గంగాధర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర శాసనసభ సిపిఐ పార్టీ ప్రతిపక్ష నేత కొత్తగూడెం శాసనసభ్యులు శ్రీ కూనంనేని సాంబశివరావు గారికి గజమాలతో శాలువా పూలమాలతో నాయి బ్రాహ్మణ కులస్తుల మాజీ పట్టణ అధ్యక్షులు సుతారి శ్రీనివాసరావు ఘనంగా సన్మానించినారు



**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30:**

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో గౌడ కులస్తులకు చేనేత కులస్తులకు ప్రస్తుతం ఏ విధంగా అయితే వృద్ధాప్య పింఛన్ ఇస్తున్నారు అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన మంగలి సాకలి కులస్తులకు కూడా పింఛన్ మరియు అనారోగ్యంతో చనిపోయిన వారికి దహన సంస్కారాలు క్రింద 10 వేల రూపాయలు అందజేసే విధంగా ప్రభుత్వం నుండి తమరి చల్లని ఆశీస్సులతో న్యాయం చేయాలని కోరుతూ ఉమ్మడి నల్లగొండ సూర్యపేట జిల్లా హుజూర్నగర్ పట్టణానికి చెందిన మంగలి కులస్తులకు మరియు చాకలి కులస్తులకు వృత్తి రీత్యా రోజువారీగా మంగలి షాపులలో నిలబడి మరియు సాకిరేవుల దగ్గర బట్టలు ఉతకడం శౌర శాలాలు చేయడం శుభ ఆశుభ కార్యాలకు పూర్తిగా సంప్రదాయ బద్ధంగా ఇరువురు కులస్తులైన మంగలి చాకలి వారు ఇట్టి కార్యక్రమాలు అనాది నుండి నేటికీ ప్రభుత్వ నుండి ఎటువంటి సహాయం సహకారాలు లభించడం లేదు రైతుకు కుటుంబానికి చెందిన కొత్తగూడెం శాసనసభ్యులు శ్రీ పూ నేటికీ ప్రభుత్వ నుండి ఎటువంటి సహాయం సహకారాలు లభించడం లేదు రైతుకు కుటుంబానికి చెందిన కొత్తగూడెం శాసనసభ్యులు శ్రీ సాంబశివరావు ఇరువురి కులస్తుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని గౌడ కులస్తులకు చేనేత కులస్తులకు ఏ విధంగా అయితే 50 సంవత్సరాలు వృద్ధాప్య పెన్షన్లు అందజేస్తున్నారు అదేవిధంగా మా ఇరువురి కులస్తులైన మంగలి చాకలి వారికి కూడా అందజేయాలని మరియు వృత్తిలో కొనసాగుతూ అనారోగ్య సమస్యల వలన చనిపోయిన వారికి పదివేల రూపాయలు దహన సంస్కారాల కొరకు అందజేయాలని తమరి కాయకత్వంలో మీ యొక్క ఆశీస్సులతో శాసనసభ ద్వారా మా యొక్క కోరికలనునెరవేరుస్తారనితమరికి తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నాయి బ్రాహ్మణ సంఘ కులస్తుల మాజీ పట్టణ అధ్యక్షుడు సుతార్నాయి బ్రాహ్మణ సంఘ కులస్తుల మాజీ పట్టణ అధ్యక్షుడు సుతారి శ్రీనివాస్ రాయించు వెంకటేశ్వర్లు సుంకరి ఉపేందర్ అధ్యక్షుడుమాది సాల సురేష్ సంతోష్ కార్యవర్గ సభ్యుడు కొంగరి హనుమంతరావు నాయి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల రవి మద్రిపల్లి కార్తీక్

# కాకినాడ నుండి శబరిమలై సైకిల్ యాత్ర చేస్తున్న స్వాములు కి బలభద్రపురం అయ్యప్ప భక్తసమాజం వారు ఆతిధ్యం ఆలయ చైర్మన్ మరియు గురుస్వామి సబ్బేళ్ళ రామారెడ్డి గురుస్వామి..

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:30**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం మీదుగా కాకినాడ నుండి శబరిమలై సైకిల్ యాత్ర చేస్తూ5గురు స్వాములు బుధవారం సాయంత్రానికి బలభద్రపురం శ్రీ ఆంధ్రాషిర్డీ సాయినాధుని ఆలయంవద్దకు చేరుకున్నారు.

సాయంత్రం అయ్యప్పస్వామి పూజకు రాత్రి బస చేయడానికిఎక్కడ కుదురుతుందా అని వెతుకుతూ ఉండగా ఇంతలో అక్కడికి వేరే పనిమీద వచ్చిన కర్రి అచ్చిరెడ్డి స్వామి, ఆ స్వాములుని చూసి స్వామి ఎక్కడికి వెళుతున్నారు అని అడగగా

శబరిమలైకి సైకిల్ యాత్ర చేస్తున్నాము అని ఈ రాత్రి స్వామివారి పూజకు మరియు రాత్రి బస చేయడానికి అనువైన స్థలం గురించి చూస్తానాము అని చెప్పడం తో కంగారుపడకండి స్వామి మా ఊరిలోని శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం ఉంది అని అక్కడ మీకు అన్ని విధాలా సదుపాయాలు



ఉన్నాయి అని వారిని వెంటపెట్టుకుని

అయ్యప్పస్వామి వారి ఆలయం నకు తీసుకువచ్చి ఆలయ చైర్మన్ మరియు గురుస్వామి సబ్బేళ్ళ రామారెడ్డి గురుస్వామి చెప్పగా వెంటనే వారికి గురుస్వామి సాయంత్రం పూజకు మరియు వారికి వాడికి వారు అనంతరం విశ్రాంతి తీసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశారు.వారు ఉదయం లేవగానే వారికి మళ్ళీ వారికి అన్నీ ఏర్పాట్లు చేసి వారి పూజాకార్యక్రమాలు ముగించుకున్న తరువాత వారికి అల్పాహారం ఏర్పాటు చేశారు.

తరువాత గురుస్వామితోపాటు బలభద్రపురం అయ్యప్పభక్తసమాజం వారు మరియు స్వాములు వారి యాత్ర పరిపూర్ణంగా పూర్తి అవ్వాలని ఆ అయ్యప్పస్వామి వారిని కోరుకున్నారు..

# తుఫాన్ బాధితులకు “తోడు” లోకుల గాంధీ ట్రస్ట్ నిత్యవసర సరుకులు పంపిణీ




**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.అక్టోబర్, తేది 30**


అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలంలో మొంథా తుఫాన్ ప్రభావంతో ఇంటిని కోల్పోయిన బాధిత కుటుంబాలకు “తోడు–ది లోకుల గాంధీ ట్రస్ట్” ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మండలంలోని రావణపల్లి పంచాయతీ రేవడివీధి గ్రామానికిచెందినమాదల గంగరాజు కుటుంబానికి చెందిన తాటాకు ఇల్లు తుఫాన్ సమయంలో కురిసిన భారీ వర్షాలకు కూలిపోయింది.నిలువనీడ లేక, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితకుటుంబాన్నిట్రస్ట్ ప్రతినిధులు పరామర్శించి ఓదార్చారు.

ఈ సందర్భంలో ట్రస్ట్ ప్రతినిధి ఉపాధ్యాయుడు లోకుల కిరణ్ ఆధ్వర్యంలో బిజెపి మండలాధ్యక్షుడు సంపరిశివకుమార్,టిడిపిమండలాధ్యక్షుడు&స్థానిక సర్పంచ్ చంద్రరావు చేతుల మీదుగా 25 కిలోల బియ్యం,వెయ్యిరూపాయలవిలువైనకూరగాయలు,కిరాణా సరుకులు అందజేశారు.

అదేవిధంగా దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబీకులకు దుప్పటీ,చీర,పంచే పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పాడేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మచ్చల మంగతల్లి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి డి.పద్మరాజు, ఎస్ఎస్ఎఫ్ ప్రతినిధులు ఎం.శ్రీను, ఎస్.వరలక్ష్మి,వనవాసి కళ్యాణ ఆశ్రమం జిల్లా ప్రతినిధి పొట్టిక జోగిరాజు, వెంకటేశ్వర్లు,అర్చకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీజేయు జిల్లా ఉపాధ్యక్షులు రహమాన్



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.30) జనసముద్రం న్యూస్:** భువనగిరి మండలానికి చెందిన ఆత్మీయ మిత్రుడు నల్ల మాస అశోక్ గౌడ్ వివాహ మహోత్సవ కార్యక్రమం భువనగిరి పట్టణ కేంద్రంలో వైయస్సార్ గార్డెన్స్ లో జరిగింది.

ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ రెహమాన్.వారితోపాటు కళ్యాణ్,ఆకాష్,తేజ,మహేందర్,కర్ణాకర్,బాబు తదితరులు పాల్గొన్నారు.

## జంగల్ హంటర్ ఆపరేషన్ విజయవంతం



**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30**
విశ్వసనీయ సమాచారం ఆధారంగా, తాల్లపేట అటవీ రేంజ్ అధికారి సుష్మ రావు ఆధ్వర్యంలో తాల్లపేట రేంజ్ సిబ్బంది కొత్తమామిడిపల్లి గ్రామానికి వెళ్లి,ఆ గ్రామానికి చెందిన లడ్డు అలియాస్ గనిశెట్టి కార్తీక్ ఇంటిపై రైడ్ నిర్వహించారు.ఈ ఆపరేషన్ లో ఎఫ్‌బిఓ (డాగ్ స్క్వాడ్) అనిల్ మరియు హంటర్ కూడా బృందంతో కలిసి పాల్గొన్నారు.మొత్తం 8 టేకు దుంగలు,మొత్తం పరిమాణం 0.389 క్యూబిక్ మీటర్లు, అంచనా విలువ ?33,606/- స్వాధీనం చేయబడ్డాయి. సంఘటనపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.


## శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 15వ రోజు అన్నదానం సందర్భంగా ద్వారంపూడి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి చెల్లయ్యమ్మ దంపతులు చేతులు మీదగా స్వాములుకి అన్నదానం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:30**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.

15వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా ద్వారంపూడి సూర్యనారాయణరెడ్డి శ్రీమతి చెల్లయమ్మ దంపతులు వారి కుమారుడు వెంకటరెడ్డి శ్రీమతి సుధారాణి దంపతులు వారి మనవళ్లు సూర్యతేజ్ రెడ్డి,శ్రీ చరణ్ రెడ్డి మరియు వారి కుటుంబసభ్యులు తో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు..

## రంపచోడవరం జిల్లాను ప్రకటించాలి:ఆదివాసీ పార్టీ



**జన సముద్రం న్యూస్,అక్టోబర్,తేది30**
రంపచోడవరం జిల్లాను ప్రకటించాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు డిమాండ్ చేసారు.ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేస్తుందని,దానిలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ముంపుకు గురయ్యే మండలాలతో కలిపి జిల్లా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని,చింతూరు,రంపచోడవరం,కెఆర్ పురం డివిజన్లు కలిపి రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని గత కొంతకాలంగా రంపచోడవరం,చింతూరు,కె ఆర్ పురం డివిజన్ పరిధిలో గల ప్రజలు కోరుతున్నారు.ప్రజల ఆశలు, ఆకాంక్షలను అనుగుణంగా రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని,అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఉన్న చింతూరు,రంపచోడవరం పరిధిలో గల చాలా గ్రామాలకు జిల్లా కేంద్రమైన పాడేరు దూరం కావడం కూడా ప్రజలు,అధికారులకు ఇబ్బందిగా ఉందని,రాజ్యాంగంలో గల 5 వ షెడ్యూల్డ్ భూభాగాన్ని కలుపుతూ,పోలవరం ప్రాజెక్టు బాధితులను దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు నాయుడు పేరు నిలిచి పోయే విధంగా రంపచోడవరం జిల్లాను ప్రకటించాలని ఆయన కోరారు.

## పాము కాటుకు మరణించిన హర్షవర్ధన్ కుటుంబానికి వల్లభనేని వంశీ పరామర్శ



**గన్నవరం,నియోజకవర్గం,ఇంచార్జ్ సురేష్,(జనసముద్రం న్యూస్) అక్టోబర్ 30**
గన్నవరం మాజీ శాసనసభ్యుడు డా. వల్లభనేని వంశీ మోహన్ గురువారం ఉంగుటూరు గ్రామంలో విషాదంలో ఉన్న గొల్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల పాము కాటుకు గురై దురదృష్టవశాత్తు మృతి చెందిన గొల్లి శంకర్ కుమారుడు గొల్లి హర్షవర్ధన్. కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు.

**వంశీ పరామర్శ ముఖ్యాంశాలు:**

సానుభూతి: హర్షవర్ధన్ అకాల మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, తల్లిదండ్రులు గొల్లి శంకర్ మరియు ఇతర కుటుంబ సభ్యులకు వంశీ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మనోధైర్యం: యువకుడి మృతితో శోకసంద్రంలో మునిగిన ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి, మనోధైర్యాన్ని అందించారు. భరోసా: ప్రభుత్వపరంగా అందాల్సిన అన్ని సహాయ సహకారాలను అందించేందుకు కృషి చేస్తానని గొల్లి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

డా. వల్లభనేని వంశీతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉంగుటూరులో జరిగిన ఈ విషాద ఘటన స్థానికులను కలచివేసింది.

## నవ వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డా. వల్లభనేని వంశీ





**గన్నవరం: నియోజవర్గం,ఇంచార్జ్ సురేష్(జనసముద్రంన్యూస్):అక్టోబర్.30**
ఉంగుటూరు మండలం, ఉంగుటూరు గ్రామానికి చెందిన శ్రీ గంట ప్రసాద్ కుమార్తె చి. సౌ. సత్య వెంకట లక్ష్మి మరియు చి. వినయ్ కుమార్ ల వివాహ వేడుక గురువారం రోజున కనుల పండుగగా జరిగింది. ఈ వివాహ మహోత్సవంలో గన్నవరం మాజీ శాసనసభ్యులు డా. వల్లభనేని వంశీ పాల్గొన్నారు. వధువు సత్య వెంకట లక్ష్మి మరియు వరుడు వినయ్ కుమార్ లను ఆశీర్వదించడానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి వధూవరుల కుటుంబ సభ్యులు సాదర స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా డా. వంశీ మోహన్ నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సంతోషంగా, సుఖసంతోషాలతో నిండి ఉండాలని మనసారా కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో వధూవరుల బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతన జంటను ఆశీర్వదించారు.

## సూర్యాపేట జిల్లా సిపిఐ విస్తృత కౌన్సిలింగ్ సమావేశం

- **కమ్యూనిస్టులు శతాబ్దంగా త్యాగాలు చేస్తున్నారు**
- **రాష్ట్రాన్ని అనాధగా మార్చేందుకు బిజెపి కుట్రలు చేస్తుంది**
- **ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో బిజెపి ఆటలు సాగవు**
- **సూర్యపేట జిల్లా సిపిఐ విస్తృత కౌన్సిల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.**



**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి**
దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య లౌకిక విలువల కోసం శతాబ్ద కాలంగా కమ్యూనిస్టులు త్యాగాలు చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.గురువారం సూర్యపేట జిల్లా హుజూర్ నగర్ లో సిపిఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశం సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో డిసెంబర్ 26వ తారీఖున భారీ బహిరంగ సభను 5 లక్షల మందితో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో,స్వదేశీ సంస్థానాలకు విముక్తి కలిగించడంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదన్నారు.దేశ చరిత్రలోనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఎన్నో మార్పులకు కారణమైందన్నారు. ఆనాటి కమ్యూనిస్టు నాయకులు రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి, మగ్దూ మొయినుద్దీన్ లాంటి అనేకమంది కమ్యూనిస్టు యోధులు ప్రజలను విముక్తుల్ని చేయడంలో క్రియాశీలక పాత్ర వహించారు అన్నారు.వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ ప్రాంతానికి కాస్త ఆలస్యంగా స్వాతంత్ర్యం లభించిందని తెలిపారు.

అధికారం లేకున్నా కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు త్యాగాలు బలిదానాల వలన 100 సంవత్సరాలు ప్రజల గుండెల్లో ఉందన్నారు. ఆర్భాటాల కోసం 100 వసంతాల బహిరంగ సభ నిర్వహించడం లేదని,గత త్యాగాల చరిత్రను ప్రజల ముందు ఉంచేందుకే సభ నిర్వహిస్తున్నామన్నారు.బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన దేశంలో మతోన్మాదం పెరుగుతుందని అన్ని రంగాలలో మత ప్రాధాన్యత ఉంటుందని దేశాన్ని మత రాజ్యం గా మార్చేందుకు బిజెపి కుయుక్తులు పన్నుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సామ్యవాద లౌకిక భావాలను పెంపొందించేందుకు సామాజిక మార్పు తెచ్చేందుకు కమ్యూనిస్టులు కృషి చేస్తారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడానికి గత ప్రభుత్వాలు చేసిన అప్పులు ఒక కారణమైతే, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అనాధగా చేసేందుకు కుట్రలు పందుతుందని ఆరోపించారు. బిజెపి ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ రాష్ట్రంలో వారి ఆటలు సాగవని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి సిపిఐ పూర్తి మద్దతు ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ప్రస్తుత రాజకీయ సవాళ్లకు పరిష్కారం కమ్యూనిజం

**- ప్రజా ఉద్యమాల పునర్జీవనమే మార్పుకు కారణం అవుతుంది**

**- సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి**

ప్రస్తుతం దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న రాజకీయ సవాళ్లు మతోన్మాదం, మూలధన ఆధిపత్యం, కార్పొరేట్ శక్తుల దోపిడీ లాంటి సమస్యలకు పరిష్కారం కమ్యూనిజమేనని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్రెడ్డి అన్నారు.సామ్యవాద లౌకిక శక్తులన్నీ ఐక్యంగా ప్రజా ఉద్యమాలను పునర్జీవింప చేయడమే మార్పుకు కారణం అవుతుందని తెలిపారు. ప్రపంచంలో నిషేధానికి గురైన ఆధాని గ్రూపుకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టి ప్రజల సొమ్మును దారాదత్తం చేయడంపై విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేంద్రంలో ఏర్పాటు చేసిన సంస్థలన్నింటినీ ప్రైవేట్ పరం చేస్తూ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు లాభం చేస్తుందన్నారు. నష్టాలు వస్తున్నాయని వంకతో కేంద్రంలోని సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించి వారికి రుణాలు మాఫీ చేయడం, రాయితీలు ఇవ్వడం, సహాయం చేయడం పై కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శించారు. ఎల్ఐసి లాంటి సంస్థల్లో కూడా ప్రైవేట్ సంస్థలకు లాభం చేకూర్చేలా మార్పులు చేస్తూ కార్పొరేట్ శక్తులకు జాతీయ సంపదను దోచి పెట్టేందుకు మార్గం ఏర్పాటు చేశారన్నారు.కేంద్రంలోని ఎన్నికల సంఘం పారదర్శకంగా పనిచేయవలసిన అవసరం ఉందని ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలలో ఓటర్ల జాబితాను సవరిస్తూ అర్హులైన అణగారిన వర్గాల ఓట్లను తొలగిస్తుందని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేకమైన అంశాలపై ఐక్య పోరాటాలతోనే ప్రజల్లో మార్పు వస్తుందన్నారు.

**తుఫాన్ తో అపార నష్టం**

**- ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలి**

**- సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

తుఫాన్ తో రాష్ట్రంలో పత్తి వరి తదితర పంటలకు అపార నష్టం జరిగిందని, రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు. రాష్ట్రంలో వరి పత్తి లాంటి వ్యవసాయ ఉత్పత్తులను ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసి, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేసి, రైతులను ఆదుకోవాలని కోరారు.కేంద్రం తెలంగాణ రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ చూపకుండా నష్టపోయిన రైతులందరికీ వెంటనే సహాయం అందించాలని డిమాండ్ చేశారు.బీసీలను మోసం చేస్తుంది ముమ్మాటికి బీజేపీ నేనని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించినట్లు ఆమోదించి, గవర్నర్ ఆమోదించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రధాని వీపీ సింగ్ మండల్ కమిషన్ను అమల్లోకి తెచ్చినప్పుడు కూడా బీసీ ప్రజలను పక్కదారి పట్టించింది మోసం చేసింది బిజెపి పార్టీనే అని విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు నోటితో మద్దతు పలికి, నొసటితో విమర్శించినట్లు ఉంది బిజెపి పార్టీ విధానం అన్నారు. బీసీల ప్రధమ శత్రువు బిజెపి ప్రభుత్వం పార్టీ నేనని తెలంగాణ ప్రజలు గ్రహించారన్నారు.సిపిఐ పార్టీ 100 వసంతాల బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్,గన్న చంద్రశేఖర్ ప్రసంగించారు.

సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్వాగత ఉపన్యాసం సిపిఐజిల్లాకార్యదర్శిబెజవాడవెంకటేశ్వర్లు,అమరవీరు లకు నివాళి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ అర్పించారు.కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరం మల్లేశ్వరి, ధూళిపాల ధనుంజయ నాయుడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉస్తేల నారాయణరెడ్డి, మండవ వెంకటేశ్వర్లు, సాయిబ్ ఆలి, మేకలశ్రీనివాస్, బద్దం కృష్ణారెడ్డి,పోకల వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ కి దెబ్బతిన్న పట్నంలోని అన్ని రోడ్లకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని సిపిఐ డిమాండ్

- **ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తక్షణమే గుంతలను పూడ్పించాలి**
- **చిలకలూరిపేట రోడ్ లోని బ్రిడ్జి డౌన్ ఉన్నటువంటి గుంతలను తక్షణమే పూడ్చివేయాలి**
- **నీళ్ళని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలి**
- **ప్రజలకి అసౌకర్యాలు కలిగించకుండా చూడాలి : సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్**





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, అక్టోబర్ 30:**
సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం చిలకలూరిపేట బ్రిడ్జి కింద ఉన్నటువంటి భావపేట దగ్గర మొంథా తుఫాను వల్ల పెద్ద గొయ్యి ఏర్పడిందని, దానివల్ల నీళ్లు ఎటు వైపుకి పోయే పరిస్థితి లేదని, వెంటనే నీటిని తొలగించాలని, గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలని నిరసన తెలియజేయడం జరిగింది. మొంథా తుఫాను వల్ల పెద్ద ఎత్తున వర్షం పడటం వల్ల గుంతల మయంగా నరసరావుపేట పట్నం తయారైందని ఎమ్మెల్యే చొరవ తీసుకొని తక్షణమే మున్సిపల్ అధికారులతో గుంతలన్నీ బూడిపించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ప్రజల నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఎక్కడ నీరు అక్కడ నిలువ ఉందని నీటిని తొలగించాలని గుంతలను పూడ్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరావు, సిపిఐ నాయకులు అరుణ్, వెంకయ్య, నాగేశ్వరావు, మధు, హేమంత్, నాని తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ బాధిత సంచారజాతుల కుటుంబాలకు రేషన్ సరుకులు పంపిణీ : ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**జనసముద్రం న్యూస్ పోలవరం, ప్రతినిధి**
పోలవరం నియోజకవర్గంలో మొంథా తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొన్న సంచారజాతుల కుటుంబాలకు సహాయక చర్యలలో భాగంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్వయంగా సహాయం అందించారు.

తుఫాన్ వల్ల దెబ్బతిన్న కుటుంబాలకు ఆయన ప్రతి కుటుంబానికి రూ.3,000 ఆర్థిక సాయం, 25 కిలోల బియ్యం, కిలో పప్పు, కిలో నూనె మరియు ఇతర అవసరమైన రేషన్ సరుకులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ,"తుఫాన్ బాధితులకు కూటమి ప్రభుత్వం చేయూతగా నిలుస్తోంది. ప్రజలతోపాటు ప్రజలకోసంకృషిచేయడంమాకు గౌరవం," అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం.వి. రమణ, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము,టి.నర్సాపురం మండల అధ్యక్షులు అడపా నాగరాజు,టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీనివాస్, కూటమి నాయకులు బండార అనిల్ కుమార్, పానుగంటి శ్రీనివాస్, సర్పంచ్ చిర్రి జగదాంబ, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, తాటియగలగూడెం సర్పంచ్ మనం రాంబాబు, రాయి సుబ్బారావు, జిలుగుమిల్లి తహసిల్దార్ ఉదయ్, టీ. నర్సాపురం తాసిల్దార్ సాయి బాబా, ఇతర అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పీలేరు లో వివాహిత ఆత్మహత్య




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, పీలేరు, అక్టోబర్ 30 :**
పీలేరు మోడల్ కాలనీలో త్రివేణి (25) అనే వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. కేవీ పల్లి మండలంలోని గోరంట్లపల్లికి చెందిన సుబ్రహ్మణ్యానికి ఆరు సంవత్సరాల క్రితం వివాహమైంది. భర్తతో కలహాల కారణంగా పుట్టింటిలో ఉంటూ పీలేరు రాజా ఏజెన్సీలో పనిచేస్తున్న ఆమె, రాత్రి ఇంటికి వెళ్లి మందు తాగి కుప్పకూలింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా డాక్టర్ మరణించినట్లు ప్రకటించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పంచాయతీ కి ఫ్రీజర్ బాక్స్ ను అందజేత




**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 30 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రజా సేవను ఆదర్శం గా తీసుకుని ద్వారక తిరుమల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన కోమ్మిన హరిచంద్ర వారి తండ్రి కొమ్మిన సత్యనారాయణ జ్ఞాపకార్థం 100000/-లక్ష రూపాయలు విలువ కలిగి ఫ్రీజర్ బాక్స్ ను గ్రామ పంచాయతీ వారికి ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు.ఫ్రీజర్ అందజేసిన కొమ్మిన హరిచంద్ర ని గ్రామ నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ సభ్యులు కొయ్యలమూడి వెంకట సరిత రామ్మోహన్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు, నీటి సంఘం సభ్యులు సత్యనారాయణ , సీనియర్ నాయకులు ఆచంట సత్యనారాయణ , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ , విష్ణు తదితరులున్నారు.

# సొంత ఖర్చుతో దగ్గర ఉండి బ్రిడ్జి రిపేర్ చేయించిన అంకమరావు
## హర్షం వ్యక్తం చేసిన పట్లవీడు, యర్రబాలెం ముటుకూరు గ్రామాల ప్రజలు




**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 30**

రెండు రోజులుగా కురుస్తున్న మొంథా తుఫాన్ ప్రభావం వల్ల పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు వాగు బ్రిడ్జి పైన మధ్యలో ఉన్న చప్టా కొంతమేర నీటి ఉధృతి కి లేచిపోయింది. దీంతో రాకపోకలు నిలిచాయి. జనసముద్రంన్యూస్ వెల్దుర్తి మండలం రిపోర్టర్ బి.హనుమంతరావు ఆ గ్రామ టీడీపీ కార్యకర్త బద్రి ద్వారా విషయం టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు కి తెలియజేయగా, వెంటనే తన సొంత ఖర్చు తోటి దగ్గర ఉండి జేసీబీ తో బ్రిడ్జి పై లేచిన చప్టాని యుద్ధ ప్రాతిపదికన సరిచేయించి వాహనాల రాకపోకలకు వీలు కల్పించారు. దీంతో పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య, టీడీపీ కార్యకర్త బద్రి , యేసు, తూము పుల్లయ్య పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఫ్రీడమ్ రన్ 6.0 ర్యాలీనీ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి జెండా ఊపిప్రారంభించారు





**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్.30.**

గుడివాడ హెూమియోపతి ప్రాంతీయం పరిశోధనాసంస్థ డైరెక్టర్ జనరల్ సుభాష్ కౌశిక్ ఆదేశాల మేరకు ఈరోజు క్విట్ ఇండియా ఫ్రీడమ్ రన్ 6.0 ర్యాలీనీ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి జెండా ఊపిప్రారంభించారు

ఈకార్యక్రమంలో హెూమియోపతి ప్రాంతీయ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్ బానోత్,ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ! ప్రతిఒక్కరు రోజుకు 30 నిమిషాలు నడవాలని శరీరానికి వ్యాయామం అవసరమని తెలిపారు. ఈర్యాలీతో పురప్రజలకు అవగాహన కల్పించాలనిఉద్దేశంతో నిర్వహిస్తున్నామని, వైద్యులందరూ ఇతరులకు రోల్డ్ మోడల్ గా నిలవాలిలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు, వైద్య కళాశాల విద్యార్థులు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
## మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30**

అన్నమయ్య జిల్లా పీలేరు నందు జరిగిన జిల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్ ల సమావేశంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ మ్ డి సెపినాయక్ పాల్గొన్నారు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని తెలియజేశాడు జిల్లా వ్యాప్తంగా మార్కెట్ యార్డ్ ల అభివృద్ధి రైతులకు మెరుగైన సదుపాయాలు పారదర్శకత వ్యవస్థ పై ఈ సమావేశంలో చర్చ జరిగిందని ఆయన తెలిపారు లక్కిరెడ్డి పల్లెలో ఎన్నడూ లేని విధంగా మార్కెట్ యార్డ్ అభివృద్ధి జరుగుతుందని క్రితం నెల నుంచి జీవాల సంత ను ప్రారంభించామని రైతులకు మౌలిక సదుపాయాలతో పాటు ఉదయాన్నే వచ్చినటువంటి వారికి అల్పాహారాన్ని అందిస్తున్నామని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్ లందరూ పాల్గొన్నారు

# గాలివీడులో ఇద్దరమ్మాయిలు అదృశ్యం




**గాలివీడు జన సముద్రం న్యూస్ అక్టోబర్ 30**

గాలివీడు మండలం అరవీడు గ్రామానికి చెందిన ఇద్దరు అమ్మాయిలు జుబేదా (15 ) జాస్మిన్ (13) ప్రస్తుతం గాండ్లపల్లి లో ఉన్నటువంటి హైస్కూల్ నందు ఎనిమిదవ తరగతి చదువుతున్నారు. నిన్నటి దినమున అనగా 29 వ తేది న ఉదయం 8 గంటలకు స్కూలుకు వెళ్తున్నామని ఇంటి వద్ద నుంచి వెళ్లారు. కానీ స్కూలుకు వెళ్లలేదు ఇంటికి తిరిగి రాలేదు. ఈ విషయంపై గాలివీడు పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 130/2025, యూ /ఎఫ్ అమ్మాయి మిస్సింగ్ గా కేసుగా నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


# ఎట్టకేలకు రాజేంద్రపాలెం పీసా ఉపాధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవం.




**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.అక్టోబర్, తేది 30**

ఎట్టకేలకు వాయిదాలు ఎదుర్కొంటూ సాగిన కొయ్యూరు మండలం,రాజేంద్రపాలెం పీసా ఉపాధ్యక్ష ఎన్నిక ఈరోజు విజయవంతంగా పూర్తయింది.కొయ్యూరు తహసీల్దార్ కార్యాలయ ఏ.యస్.ఓ చైతన్య ఆధ్వర్యంలో, సానుకూల వాతావరణంలో ఎన్నికను నిర్వహించారు.ఈ ఎన్నికలో గంగరాజు (బాలకృష్ణ) ఏకగ్రీవంగా పీసా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నిక సజావుగా జరగడానికి సహకరించిన గ్రామ పెద్దలు మరియు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నర్సి కృష్ణ,దిబ్బా కుమారి,కాకర చిన్నారావు,దిబ్బా రత్నకుమారి,కాకర బాలరాజు,గోకిరి చిన్నారావు,రాజ్యలక్ష్మి, కాకర చిన్నమ్ములు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో రాజేంద్రపాలెం సర్పంచ్ పిట్టల సింహాచలం,కార్యదర్శి మౌనిక కమల,మహిళా పోలీస్ భవాని, మాజీ పీసా ఉపాధ్యక్షుడు కాకర స్వామినాయుడు పాల్గొని,కొత్తగా ఎన్నికైన ఉపాధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# 13వ వార్డులో తిరిగి తుఫాన్ బాధితుల ఇబ్బందులు తెలుసుకున్న
## మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు




**జనసముద్రం న్యూస్, మాచర్ల టౌన్, అక్టోబర్ 30**

మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల ప్రకారం గురువారం మాచర్ల పట్టణంలోని 13వ వార్డులో మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు తిరిగి తుఫాన్ బాధితులను పరామర్శించి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

# అవనిగడ్డ నియోజకవర్గంలో పర్యటించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

- అవనిగడ్డలో అరటి తోటలు పరిశీలించిన డిప్యూటీ సీఎం
- నియోజకవర్గంలో మొంథా తుఫాన్ నష్టం ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించిన పవన్ కళ్యాణ్



**జనసముద్రం న్యూస్ అవనిగడ్డ ప్రతినిధి. అక్టోబర్.30.**

అవనిగడ్డ నియోజకవర్గ నష్టాన్ని వ్యక్తిగతంగా సమీక్షించి నివేదిక పంపుతానని ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఎదురుమొండి – గొల్లమంద రోడ్డుకు రూ.13.8 కోట్లతో నిర్మాణ పనులకు టెండర్లు ఖరారు అయినట్లు వివరించారు. గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దివిసీమలో పర్యటన సందర్భంగా అవనిగడ్డలో దెబ్బ తిన్న అరటి తోటలు పరిశీలించారు. విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నియోజకవర్గంలో జరిగిన మొంథా తుఫాన్ నష్టం ఫోటో ఎగ్జిబిషనును పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మొంథా తుఫాన్ నేపథ్యంలో అధికార యంత్రాంగం అద్భుతమైన సహాయక చర్యలు అందించారని ప్రశంసించారు. ప్రభుత్వ అధికారులు సర్వం సిద్ధంగా సహాయక చర్యలు అందించారని తెలిపారు. పొట్టకూటి కోసం మేకలు తోలుకుని లంకకు వెళ్లి తుఫానులో చిక్కుకున్న నలుగురు వ్యక్తులను కూడా గుర్తించి రెస్క్యూ బృందాలు కాపాడినట్లు తెలిపారు. తుఫాన్ కారణంగా రాష్ట్రంలో 1,523 గ్రామాలు నష్టపోయాయని, 274 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సూపర్ శానిటేషన్ కోసం ఇరవై వేల మందికి పైగా పారిశుధ్య కార్మికులు నిమగ్నమై ఉన్నట్లు తెలిపారు. 240 పునరావాస కేంద్రాల్లో 23,744 మందికి పునరావాసం కల్పించినట్లు తెలిపారు. 46వేల హెక్టార్లలో 56వేల మందికి పైగా రైతులకు నష్టం కలిగినట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు. 2,230 మంది రైతులకు చెందిన 1,400 హెక్టార్లలో అరటి వాణిజ్య పంటలకు నష్టం కలిగినట్లు అంచనా వేసినట్లు వివరించారు. ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులను ఆదుకుంటున్నట్లు తెలిపారు. పంట నష్టం అంచనాలు సాధ్యమైనంత వేగంగా రూపొందించి, కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపి కేంద్ర సహాయం కోరుతామన్నారు. దివిసీమ తుఫాన్ నష్టాన్ని తాను వ్యక్తిగతంగా సమీక్షించి నివేదిక రూపొందించి ఆదుకుంటామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. నియోజకవర్గంలోని తీర గ్రామాల్లో కీలకంగా ఉన్న ఔట్ ఫాల్ స్లూయిజుల పునర్నిర్మాణానికి నాబార్డ్ లేక ప్రత్యామ్నాయ నిధులు సమకూర్చుతామని ప్రకటించారు. పది వేల మంది ప్రజలకు ఉపయోగపడే ఎదురుమొండి – గొల్లమంద రోడ్డు నిర్మాణానికి రూ.13.80 కోట్లతో టెండర్లు ఖరారు అయినట్లు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధికి, మొంథా తుఫాన్ నష్టం తీర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

ఈ పర్యటనలో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర కార్మికులు, కర్మాగారాలు, మహిళలు, బీమా వైద్య సేవల శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర గనులు ఎక్సైజ్ శాఖ భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, రాష్ట్ర పర్యాటక అభ్యుదయ సీఈవో, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, జిల్లా తుఫాను ప్రత్యేక అధికారి కాటా ఆమ్రపాలి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విజయలక్ష్మి, విస్తరణ సంచాలకులు డాక్టర్ శివ నారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, అదనపు ఎస్పీ సత్యనారాయణ, పర్యాటకశాఖ ప్రాంతీయ సంచాలకులు ప్రసన్నలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.పద్మావతి, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారిణి జే.జ్యోతి, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, మార్క్ ఫెడ్ జిఎం మురళీ కిషోర్, డిటిడబ్ల్యు ఫణి ధూర్జటి, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త సుధారాణి, వ్యవసాయ శాఖ ఏడి జయప్రద, తహసిల్దార్ కిరణ్మయి, మండల వ్యవసాయ అధికారి శ్రీధర్, సర్పంచ్ శ్రీ దుర్గా, మచిలీపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ రేషన్ మాఫియాలో కనిపించని అపరిచితుడు కానీ అతను మాత్రం అందరికీ సుపరిచితుడే



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి అక్టోబర్.30.**

ఇక అసలు కథలోకి వెళ్తే కృష్ణా జిల్లా మచిలీపట్నం పార్లమెంట్లో భాగమైన గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి గుడివాడ రేషన్ మాఫియాలో కనిపించే వారి కన్నా కనిపించని అపరిచితులే చాలా మంది ఉన్నారు అందులోని ఒక అపరిచితుడు కథే ఇది.

పేరుకే అతడు అపరిచితుడు కానీ అధికారంలో ఏ పార్టీ ఉన్నా సరే అందరికీ అతడు సుపరిచితుడే ఆ కత్తికి రెండు వైపులా పొద్దున ఉంటది అలా ఉన్న అలా ఉన్న పరిచయాలతోనే గత ప్రభుత్వంలో కానీ ఈ ప్రభుత్వంలో కానీ రేషన్ మాఫియాలో ఒక ఆట ఆడుతున్నాడు. అతడు గురించి తెలియని వారు ఎవ్వరూ లేరు గత ప్రభుత్వంలో కూడా అనేకమంది పెద్ద నాయకులతో సంబంధం కలిగి ఉంటూ తన రేషన్ దందాని సాగించాడు మరియు అదే విధంగా ఇప్పుడు ప్రభుత్వం మారిన తర్వాత కూడా ఈ కూటమి ప్రభుత్వంలో కూడా తన హవా ఏమి తగ్గకుండా తన జోరుకు కళ్లెం వేసే వాళ్ళు లేకుండా పోయ్యారు. గుడివాడ మైనారిటీ నాయకుల్లో ఒక భాగమైన తను తనకున్న మత పరిచయాలు మరియు ప్రభుత్వం ఏదైనా సరే ఈ అపరిచితుడుని ఈ అపరిచితుడి రేషన్ మాఫియాను ఆపే వారే లేకుండా పోయారు. తెలుగులో ఒక పాత సామెత ఉంది ఈ కత్తికి రెండువైపులా పొద్దున అన్నట్టుగా ఈ అపరిచితుడు ప్రభుత్వం ఏదైనా సరే తనకున్న సుపరిచేయాలతో ఆ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని లోకల్ గా ఉన్న అధికారులను,రేషన్ డీలర్లను మరియు సప్లయర్లను అందర్నీ తన గుప్పెట్లో పెట్టుకుని తన రేషన్ దందాలు నడిపిస్తున్నాడు. ఇతని దండ ఎంత దూరం వరకు వెళ్లిందనేది చిన్న ఉదాహరణగా చెప్పుకోవాలంటే జిల్లాలు దాటి కూడా ఈ అపరిచితుడు యొక్క రేషన్ మాఫియా నడుస్తుంది. అయినా సరే గుడివాడలో ఉన్న సివిల్ సప్లై అధికారులు మరియు మిగతా అధికారులు ఈ అపరిచితుడు దెబ్బకు నిద్రావస్థలో ఉండి ఈ అపరిచితుడు ఉన్న పరిచయాల ద్వారా ఇతనిని ఏమీ చేయలేకపోతున్నారు. ఇది అధికారుల యొక్క నిర్లక్ష్యమాలేకపోతేఈ అపరిచితుడికి సుపరిచేతులుగా కొమ్ముకాస్తున్న వారి యొక్క అండదండ చూసుకొని ఈఅపరిచితుడుచేస్తున్నపనులు మితిమీరిపోతున్నాయి ఆ పనులన్నీ ఇక ఆ దేవుడికే ఎరుక.

ఈ ఆర్టికల్ కు సంబంధించిన యొక్క పూర్తి సమాచారంను తదుపరి కథనంలో మీ జనసముద్రం పేపర్లో మీకు అందించటం జరుగుతుంది.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్షం వల్లనే పంటనష్టం.




**పుల్లలచెరువు అక్టోబర్ 31 జనసముద్రం న్యూస్.**

ఎమ్మెల్యే తాటిపర్తి.చంద్రశేఖర్. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంవల్లనేపంట నష్టం జరిగిందని ఎర్రగొండపాలెంశాసనసభ్యులు తాటిపర్తి.చంద్రశేఖర్ ఆరోపించారు.పుల్లల చెరువులో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ,వాతావరణ శాఖ వారం రోజుల ముందుగానే మొందా తుఫాన్ గురించి హెచ్చరిస్తున్నా ప్రభుత్వం మొద్దునిద్రలో మునిగింద ని అన్నారు.

వాతావరణ శాఖ హెచ్చరించినప్పుడే ముందస్తు చర్యలు తీసుకుంటే రైతులకు ఇంత పంటనష్టం జరిగేది కాదన్నారు.ముఖ్యమంత్రి,మంత్రులు పంట నష్టం జరిగిన ప్రాంతాలను పరిశీలించకుండా,ఏసీ రూముల్లో కూర్చొని రివ్యూ జరుపుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.ప్రభుత్వ నిర్వహణ లోపం వల్ల విపత్తు జరిగిందన్నారు.తండ్రీ,కొడుకులు ఇతం దేశాలకు వెల్లారన్నారు.రెవిన్యూ,వ్యవసాయ మంత్రులు లేకుండా విద్యాశాఖామంత్రి లోకేష్ తో రివ్యూ జరపడమెంటని ఆయన ప్రశ్నించారు.

మొందా తుఫాను వల్ల పంటలు కొట్టుకొని పోయాయని,రైతుదిక్కుతోచనిస్థితిలోకొట్టుమిట్టాడుతున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

వైసిపి ప్రభుత్వంలో పంటనష్టపోయిన రైతుకు నష్టపరిహారమందించి,భీమాసౌకర్యంకల్పించామన్నారు.గత ప్రభుత్వంలో ముగ్గురు చనిపోతే,

ఈ ప్రభుత్వం లో 30 నుండి 60 వరకు మృతి చెందార ని ఆయన తెలిపారు.మొందా తుఫాను వల్ల మిర్చి,మొక్కజొన్న,పత్తి,పొగాకుపంటలునాశనమయాయని ఆయన అన్నారు.

ప్రభుత్వం వెంటనే పంటనష్టపోయిన రైతుల పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈసందర్భంగాపుల్లల చెరువు,గంగవరంలలో ఇటీవల మృతిచెందిన వైసిపి కార్యకర్తలు ఆకుల.పెద్ద చెన్నయ్య,యాపర్తి.వీర గంగయ్య కుటుంబాలను ఎమ్మెల్యేతాటిపర్తిచంద్రశేఖర్ పరామర్శించారు.

ఆకుల.పెద్ద చెన్నయ్య,యాపర్తి వీరగంగయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆర్థికంగా,సామాజికంగా ఆదుకుంటుందని ఆయన కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ దోమకాల.వెంకటేశ్వర్లు,రాష్ట్రామహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఉడుముల.అరుణారెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్వింగ్ఉపాధ్యక్షులుభూమిరెడ్డి. సుబ్బారెడ్డి,సర్పంచ్లుఆవుల.కోటిరెడ్డి,ఆవుల.రమణా రెడ్డి,మాజీ సర్పంచ్ ఆవుల రమణారెడ్డి,టి.శరన్ రెడ్డి,శనగా.శంకరరెడ్డి,వై.శ్రీనివాసరెడ్డి,కె.కాశయ్య, ఎం.వాసు.లక్షానాయక్,కంచర్ల.దినేష్,కాసా.హనుమంతరావు,వేముల.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కంకర ప్రయాణం బాధలు తీరేదెన్నడు :-ఓర్సు ముత్యాలు

-బురదమయంగా మారిన కంకర పరిచిన రోడ్డు
-తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న వాహనదారులు ,ప్రయాణికులు

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 30: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని వావిల్ కోల్ నుండి వడ్డెర గూడెం గ్రామానికి, తండాకు,బ్రాహ్మణపల్లికి బీటీ రోడ్డును త్వరగా వేయాలని వావిల్ కోల్ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు గురువారం ఒక ప్రకటనలో వెలిబుచ్చారు. సంవత్సరాలుగా కంకర పరిచి,డస్ట్ పోసి వదిలేసిన రోడ్లు,వర్షపు నీటితో పూర్తిగా గుంతలు,బురదమయంగా తయారై వాహనదారులకు,ప్రజలకుఇబ్బందికరంగా మారిందని తెలిపారు.గత ప్రభుత్వంలో రోడ్డు సాంక్షన్ కావడంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే రోడ్డు ఆగిపోయిందని చిన్నపాటి వర్షం పడితే రోడ్డు మార్గాన వెళ్లాలన్నా నరకయాతన పడాల్సి వస్తుందని మండిపడ్డారు.ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు చిత్తడిగా మారి రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారిందని ఆయన అన్నారు. అధికారుల,కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే దీనికి కారణమని ఆయన పేర్కొన్నారు.

గత ప్రభుత్వంలో సాంక్షన్ అయినా,ఇప్పటివరకు బిటిరోడ్డును వేయకపోవడం దురదృష్టకరమని ఆయన వాపోయారు.అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వీడి ఎన్నో గ్రామాలకు వెళ్లే ఈ రోడ్లను త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వం,నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ ఎమ్మెల్యే బాలునాయక్ చొరవ తీసుకొని కంకర రోడ్డుపై ప్రయాణపు అవస్థలను త్వరగా తీర్చాలని కోరారు.